


18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 22 జనవరి 2025 పేజీలు 11


### అర్హులైన వారందరికీ

# సంక్షేమ పథకాలు

## అందించేందుకే వార్డు సభలు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వార్డు సభల ఉద్దేశమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా చందానగర్,మియాపూర్ వార్డు కార్యాలయాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ సర్కిల్ డీసీ మోహన్ రెడ్డి లతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజా పాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్ళి

మిగతా 2లో

### ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలతో

## కార్యాలయ పనులను బాధ్యతగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా సమస్యలకు సంబంధించిన ఫైళ్లు కార్యాలయంలో పెండింగ్‌లో ఉంచకుండా ఏప్పటికప్పుడు పరిష్కారం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్డీవోలు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు,సర్వేయర్లతో నిర్వహించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని ల్యాండ్ బ్యాంక్,పి.ఓ.బి.,ప్రభుత్వ భూముల కేటాయింపులు,మూసినది ఆక్రమణలు,ఎన్..ఓ.సి. బల్డింగ్ అనుమతులు,ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,వాల్టా చట్టం,మీ సేవా ధృవీకరణ పత్రాలు, ఆసరా పెన్షన్లు,సి.ఎం.ఓ. ప్రజావాణి,కలెక్టర్ ప్రజావాణి,నివేదికలు తదితర అంశాలపై మండలాలవారిగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పెండింగ్‌లో లేకుండా ఏప్పకప్పుడు పరిష్కారం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సి.ఏం.ఓ.,ప్రజావాణి,మీసేవ దరఖాస్తులన్ని వెను వెంటనే పరిష్కారం చేయాలని,మీ సేవా డాష్ బోర్డులో పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ఆక్రమణకు గురిఅయిన ప్రభుత్వ భవనాలు,భూములను గుర్తించాలని,ఖాళీగానున్న భవనాలను గుర్తించి,100శాతం రిజిస్టర్ రికార్డుచేసి నివేదికను సమర్పించాలన్నారు. కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ దరఖాస్తులను పరిష్కారం చేయాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటచారి,హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీరాం,ఈ–డి.ఎం. రజిత,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు,డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### బస్తీ దవాఖానలో డాక్టర్ లేక

# రోగుల అవస్థలు




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ సుల్తాన్ హల్వా బస్తీదవఖాన లో గత రెండు నెలలుగా డాక్టర్లు ,మందులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లతో భయంకరంగా ఎప్పుడు ఎవరి మీద పడతాయోనని బస్తీ వాసులు ఆందోళన చెందుతున్నారు. వివిధ రోగాల బారిన పడి దవాఖానికి వస్తున్న వారికి డాక్టర్లు లేక నిరాశతో వెన్ను తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. సమస్యలపై పలుమార్లు కార్పొరేటర్ కు ,విద్యుత్ అధికారులకు సమాచారం అందించిన ఫలితం లేదంటున్నారు. విద్యుత్ అధికారులకు నూతన స్తంభం ఏర్పాటు చేయాలని తెలిపిన ఫలితం శూన్యం అంటున్నారు. సంబంధిత అధికారులు సమస్య తీవ్రతను దృాఎష్టిలో పెట్టుకొని పరిష్కరించాలని కాలనివాసులు కోరుతున్నారు.

### పదవీ విరమణ వయసు పెంచి

# నిరుద్యోగుల ఆగ్రహానికి గురికావద్దు



వివరాలు 2లో

- గద్దెనెక్కిన కాంగ్రెస్ నిరుద్యోగులకు అన్యాయం చేయొద్దు
- 61 ఏండ్ల నుంచి 63 / 65 కు పెంచితే రాష్ట్రం అగ్గై మండుతుంది
- వయసు పెంపుతో 40 వేల ఉద్యోగ అవకాశాలకు గండి
- రాష్ట్రంలో 16 లక్షల మంది నిరుద్యోగులు రోడ్లమీద తిరుగుతున్నారు
- రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని 70వేలు దాటలేదు
- 40 వేల మంది స్థానాల్లో లక్షా 50 వేల మంది కొత్తవారు భర్తీ కావచ్చు
- రాజకీయ పార్టీ ఆఫీసులు, మంత్రులు ఎమ్మెల్యేల క్వార్టర్స్‌ను ముట్టడిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక

# రచయిత్రి స్వాతి శ్రీపాదకు సుశీలానారాయణరెడ్డి పురస్కారం ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : రసమయి వ్యవస్థాపకులు డా.ఎంకే రాము ఆధ్వర్యం లో సుశీలా నారాయణారెడ్డి సాహితీ పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త స్వాతి శ్రీపాదకు రవీంద్రభా రతిలో ప్రదానం చేసారు. హైకోర్టు .జస్టిస్ రాధారా ణి, రిటైర్డ్ ఐఏఎస్‌డా.కేవీ రమణాచారి, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వవీసీ ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తదితరులు అతిథులుగా హాజరయ్యారు. .కథ,నవల,కవిత్వం, అనువాద రచయిత్రి స్వాతి శ్రీపాద. 1953జూ లై16 పుట్టినరోజు. నిజామాబాద్ బిర్కూర్ స్వస్థలం.ఎంఎ ఇంగ్లీషు , తెలుగు సాహిత్యంలో చదువుకోవడమే గాక సీఫెల్‌లో డిప్లమో చేసారు.కేంద్రీయ విద్యాల యంలో 1988-2010వకు ఇంగ్లీషు టీచర్‌గా ఉద్యోగం చేసి స్వచ్ఛంధ పదవీవిరమణ చేసారు. వాకిలి వెబ్ మ్యాగ్జైన్‌కు సంపాదక వర్గంలో ఉన్నారు.వసుధ పత్రికలో 1969తో స్వాతిశ్రీపాద తొలికథ 'జాకి' ప్రచురింపబడింది. ఇందూ రుభా రతిలో జాయింట్ సెక్రటరీగా వ్యవహరించారు.పలు సాహితీకార్యక్ర మాల్లో ఆమె పాల్గొన్నారు. 69-74మధ్య 200 కథలు వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయి.నేషినల్ బుక్ ట్రస్టు కోసం పలు సాహిత్యపుస్తకాలను ఇంగ్లీషు నుండి తెలుగుకు ,తెలుగు నుండి ఇంగ్లీషుకు అనువాదం అందించారు. పలు నవలలను వెబ్ మ్యాగ్జైన్స్‌లో సీరియల్‌గా వచ్చాయి. స్వాతి శ్రీపాద సాహిత్యానికి ఎన్నో సాహితీసంస్థల నుండి అవార్డులను, సత్కారాలను పొందారు.లేఖిని సంస్థ కార్యదర్శిగా సేవలు అందించారు. అన్నిజిల్లాలనుండి సేకరించిన 300జానపద పాటలను ప్రసార భారతికోసం ఇంగ్లీషులోకి తీసుకువచ్చారు.2012లో ఉత్తమ రచయిత్రి అవార్డును తెలుగు యూనివర్సిటీ నుండి కీర్తిపురస్కారం అందుకున్నారు. పునరాగమనం, చిరుజల్లు కురిసెనా, టగ్ ఆఫ్ వార్ ,శిశిర వసంతం,చుక్కాని చిరుదీపం తదితర పుస్తకాలు వీరి నవలలు.కథాసంపుటాలు-వౌన వీణ, గోడలు,అవతలివైపు, మల్లెలు కనకాంబరాలు తదితర పుస్తకాలు కథాపుస్తకాలు.కవిత్వం -హృదయంలో అడుగులు, మనసుకు చూపుంటే, ఎడారులు ఎండమావులు, నదినై ప్రవహించాలని, సుప్తక్షణం, ఇక్కడ ఎవరైనా ఒకటే, ...తదితర పుస్తకాలు కవిత్వం వచ్చాయి. అనువాదాలు ,పలువురు ప్రసిద్ధ సాహివేత్తల పుస్తకాలను అనువాదం చేసారు ఎం.నరసింహప్ప, ఆచార్య వంగరి త్రివేణి, డా.జె.చెన్నయ్య, ఎంకే ఆశాలత పాల్గొన్నారు. ఎంకేరాము రచించిన మహాకవి సినారె నృత్యగీతం ఇందిర శిష్యబృందం ప్రదర్శించింది. డా.కే.రామాచారి ఆధ్వర్యంలో సినారె గానవైభవం శీర్షికన సినీగీతాల విభావరి జరిగింది.

# నేషనల్ ఐస్ కర్లింగ్‌లో తెలంగాణాకు రజత పతకాలు

## కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 17 నుంచి 21 వరకు గుల్మార్గ్, కాశ్మీర్ లో జరిగిన 4వ నేషనల్ ఐస్ కర్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ నుండి సీనియర్ ఉమెన్స్ టీం లో పాల్గొన్న లయన్ వి.వసంత మాధురి, ఎం.నాగ అక్షయ, కునదొడ్డి స్టెల్లా దీపిక, కునాదొడ్డి రచ్చేల్ రజత పతకాలు కైవసం చేసుకున్నారని కర్లింగ్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుండి బుర్ర మల్లికార్జున పవన్ కుమార్, జి.కృాఎష్ణ మూర్తి, నీలా సాయి సోహాన్ లతో పాటు ఆంధ్రప్రదేశ్, జమ్ముకాశ్మీర్, కర్ణాటక, తమిళనాడు, లడక్, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ మొత్తం 18 రాష్ట్రల నుండి 300 లకు పైగా పోటీదారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ డ్యానిష్, మొహమ్మద్ అర్షద్ పాల్గొన్నారు.




# పదవీ విరమణ వయసు పెంచి నిరుద్యోగుల ఆగ్రహానికి గురికావద్దు

**మొదటి పేజీ తరువాయి** :హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచి 16 లక్షల మంది నిరుద్యోగుల పొట్ట కొట్ట వద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృాఎష్ణయ్య విజ్ఞప్తి చేశారు. గతంలో 58 ఏళ్లుగా ఉన్న పదవీ విరమణ వయస్సును బీఆర్ఎస్ 61 ఏళ్లకు పెంచి గోర తప్పిదం చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ 63 లేదా 65 ఏళ్లకు పెంచే ఆలోచన చేస్తున్నట్లు వదంతులు రావడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ జాక్ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన నిరుద్యోగ సంఘర్షణ సమితి, నిరుద్యోగ యువజన సంఘం, నిరుద్యోగ పోరాట కమిటీ, బీసీ యువజన సంఘం, ఇతర సంఘాల సమావేశంలో ఆర్ కృాఎష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదవీ విరమణ వయస్సు పెంపుతో ఖాళీ కావాల్సిన 40 వేల ఉద్యోగాలకు గండిపడి నిరుద్యోగుల పొట్ట కొట్టిన వారవుతారని తెలిపారు. నిరుద్యోగుల పోరాటంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని తుంగలో తొక్కిందని గుర్తు చేశారు. ఇప్పటికీ భర్తీ చేసిన ఉద్యోగాలు 70 వేలు మాత్రమేనని తెలిపారు. రిటైర్ అయ్యే 40,000 మంది జీతాలతో 1,50,000 మంది నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇవ్వవచ్చునని వెల్లడించారు. కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలలో వివిధ శాఖల్లో ఏర్పడిన వందలాది ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులలో రిటైర్డ్ అయిన వారు, ప్రమోషన్లు పొందినవారిని లెక్కించి, డైరెక్ట్ రికట్మెంట్ కోట భర్తీ చేయాలని చెప్పారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచితే లక్షలాది మందితో యుద్ధం మొదలెడతామని, రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మారుస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే అన్ని రాజకీయ పార్టీల ఆఫీసులు, ఎమ్మెల్యే క్వార్టర్స్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం నిరుద్యోగ జాబ్ చైర్మన్ నీలా వెంకటేష్ మాట్లాడుతూ.. రిటైర్మెంట్ వయోపరిమితి పెంపుదలను విరమించకుంటే జాక్ కోర్ కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వం అంతు చూస్తామని ఆయన ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు జి అంజి, వేముల రామకృాఎష్ణ, నందగోపాల్, రఘుపతి, రాందేవ్ మోడీ, ప్రవీణ్ ,మట్ట జయంతి, రఘు, సుగుణ, రవి యాదవ్, ప్రీతం ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



**మొదటి పేజీ తరువాయి** :అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను వార్డు కార్యాలయంలోని ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృాఎహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో కాలు విరగడంతో పంజాగుట్ట నిమ్స్ హాస్పిట లో చికిత్స పొందుతున్న గౌరీ శంకర్ కాలనీ బంజర హిల్స్ కు చెందిన రంగనాథ్ కి ఆపరేషన్ కు అయ్యే ఖర్చు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున 1,50,000/- రూపాయల ఎల్. ఓ.సి చెక్కుని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో భీమ్ రావు తోపాటు ఇతరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/హైదరాబాద్**

# విష్ణుపురి కాలనీలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురికాలనీలో సుమారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్ పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రోడ్ నిర్మాణ పనుల లో నాణ్యత పాటించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని కార్పొరేటర్ శ్రవణ్, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్, నాని, చారీ,మౌనిష్,రాజేష్, రవి,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైతాళికుడు ముచర్ల సత్తన్న



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : తెలంగాణ వైతాళికుడు తొలి వాగ్గేయకారుడు ముచ్చర్ల సత్తన్న 92వ జయంతి రవీంద్ర భారతి లో జరిగింది.1952 లో తొలి దశ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్తన్న అని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి అన్నారు.దళితులే కళాకారులుగా తెలంగాణ లో నిలిచి వెలుగుతున్నారని అన్నాడు.కళాకారులే తెలంగాణను తెచ్చారని అన్నారు.దళిత ఉద్యమం తెలంగాణ ఉద్యమం కలిసే సాగాయని అన్నారు. భౌగోలిక తెలంగాణ కాదు ప్రజా తెలంగాణ కావాలన్నారు.పృాఎథ్వీరాజ్ సభకు అధ్యక్షత వహించారు.తొక్కిపెట్టిన ప్రజానాయకుల చరిత్ర వెలికి రావాల్సిన అవసరం ఉందని పృాఎథ్వీ రాజ్ యాదవ్ పేర్కొన్నారు.మాడ భూషి శ్రీధర్ మాట్లా డుతూ జై తెలంగాణ జనధర్మ పత్రికలు తీసుకువచ్చి తెలంగాణ ను కలగన్నారని పేర్కొన్నారు.పేద వాడు మంత్రి కావడం నిజమైంది సత్తన్న జీవితం నిజమైందని అన్నారు.ఆర్టికల్ 3 ఆర్టికల్ 32 వల్లనే తెలంగాణ వచ్చిందని వాటిని అంబేద్కర్ ఇచ్చాడని మాదభూషి పేర్కొన్నారు.ప్రజాస్వామ్య తెలంగాణ కావాలని అన్నారు. ప్రజాగాయని విమలక్క ఎం ఆర్ పీ యస్ వ్యవస్థాపకులు మంద కృాఎష్ణ మాదిగ దరువు అంజన్న దరువు ఎల్లన్న వరంగల్ రవి పాల్గొన్నారు.తెలంగాణ భావాజాల వ్యాప్తికి తెలంగాణ ఉద్యమాన్నిసజీవంగా ఉం చేందుకు ముచ్చర్ల సత్తన్న విశేషంగా పాటుపడిన మహనీయుడనివక్తలు పేర్కొన్నారు.

## ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఈజ్‌లో సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ కలల ఇల్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్: బాలీవుడ్, సౌత్ ఇండియన్ ఫిల్మ్ స్టార్ రకుల్ ప్రీత్ సింగ్, ఆమె భర్త, నటుడు, నిర్మాత జాకీ భగ్నానీతో కలిసి ఇటీవల ఏషియన్ పెయింట్స్ 'వేర్ ది హార్ట్ ఈజ్' తాజా ఎపిసోడ్లో అందంగా డిజైన్ చేసిన తమ ఇంటిని ఆవిష్కరించారు. గోధుమ రంగు టోన్తో డిజైన్ చేసిన ఈ ప్రత్యేక టూర్లో రకుల్, జాకీ తమ ప్రేమ, శాంతి, వ్యక్తిగత శైలిని ప్రతిబింబించే విధంగా నిర్మించారు. ఈ సందర్భంగా వీరు తమ ఆలోచనలను పంచుకున్నారు. బయట ఎంత కఠినమైన రోజు గడిపినా.. ఇంటికి రాగానే కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేను. అది ఎంతో రిలీఫ్ గా ఉంటుంది. ముంబాయిలో ఒంటరిగా ఉండే దానిని. హైదరాబాద్లో మొదటి ఇంటిని తీసుకున్నప్పుడు ఒక రకమైన అనుభూతికి లోనయ్యాను. రకుల్, జాకీ ఇద్దరూ తమ ఇంటి రూపకల్పన వారి వ్యక్తిత్వాలను ప్రతిబింబించేలా ఉంది. ఇది సంతోషకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. వీరిద్దరూ ఆరోగ్యంపై అధిక శ్రద్ధ పెడతారు. ఈ ప్రభావం ఇంటి ప్రతి మూలలోనూ కనిపిస్తుంది. ప్రతి గది ఒక కథను చెబుతుంది. మట్టి టోన్లు, అల్లికలతో ప్రకాశవంతమైన రంగులను మిళితం చేస్తుంది. గోడలు, మోనోక్రోమ్ థీమ్స్ ఎంతో అందంగా ఉంటాయి. పడకగది అత్యంత ప్రాధాన్యమైన స్థలం. రకుల్, జాకీల ఇల్లు ఒక ఇంటిని అందంగా ఎలా రూపుదిద్దవచ్చో తెలియజేస్తుంది. ఆమె స్టైల్ గైడ్ను చూడండి, ప్రేరణ పొందండి.

# మైవిప్రోవర్స్ హైదరాబాద్‌లో ఐఓటి ఆధారిత లైటింగ్, ఎర్గోనామిక్ సీటింగ్ ఆవిష్కరణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : లైటింగ్ మరియు సీటింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న విప్రో కమర్షియల్ , ఇన్స్టిట్యూషనల్ బిజినెస్ అత్యాధునిక -ఐఓటి ఆధారిత అనుభవ కేంద్రమైన మైవిప్రోవర్స్ హైదరాబాద్ లో ప్రారంభించింది. 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నఈ సౌకర్యం స్మార్ట్ టెక్నాలజీ, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన డిజైన్ మరియు శరీరానికి అనుకూలమైన పరికరాలను కలిపి వ్యాపారాలు తమ పని ప్రదేశాలను మరింత బాగా రూపొందించుకోవడానికి సహాయపడుతుంది. ఇది సిర్కాడియన్ రిథమ్లకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత లైటింగ్ సిస్టమ్లు మరియు సౌకర్యం మరియు ఉత్పాదకత కోసం రూపొందించబడిన సీటింగ్ సొల్యూషన్లతో భవిష్యత్తు తరం వర్క్‌స్పేస్‌లకు ఒక పరిష్కారం అందిస్తుంది.స్పేస్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్లు, రియల్ ఎస్టేట్ బ్రాఎండాలు, కన్సల్టెంట్లు, ఇంటీరియర్ డిజైనర్లు, ఫెసిలిటీ మేనేజ్మెంట్ నిపుణులు, సిఎక్స్ఓలు మరియు వ్యాపార యజమానులు వినూత్న లైటింగ్ మరియు సీటింగ్ పరిష్కారాలను ఈ అనుభవ కేంద్రంలో కనుగొనవచ్చు.వినూత్న ఆలోచనలకు కొత్త ఆకారం ఇచ్చే స్థలం స్పేస్ డిజైనర్లు, ఆర్కిటెక్ట్లు, రియల్ ఎస్టేట్ నిపుణులు మరియు ఇతర నిపుణులు తమ ప్రాజెక్టుకు తగిన లైటింగ్ మరియు సీటింగ్ పరిష్కారాలను ఈ అనుభవ కేంద్రంలో కనుగొనవచ్చు.ఈ లైటింగ్ సొల్యూషన్స్ మూడు కీలక అప్లికేషన్ రంగాలకు ఉపయోగపడతాయి: మోడరన్ వర్క్‌స్పేస్ లైటింగ్, ఇండస్ట్రియల్ లైటింగ్ మరియు అవుట్‌డోర్ లైటింగ్. సీటింగ్ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ సీటింగ్, బోర్డ్రూమ్ సీటింగ్, టాస్క్ సీటింగ్, ట్రైనింగ్ జోన్లు, కేఫ్ సీటింగ్, సహకార సీటింగ్, స్టేడియం సీటింగ్, ప్రభుత్వ మరియు విద్యా సంస్థలకు ఆడిటోరియం సీటింగ్ మరియు విమానాశ్రయాలు, రైల్వేలు మరియు ఆసుపత్రులకు పబ్లిక్ సీటింగ్ వంటి వర్గాలలో విప్రో తన యొక్క ప్రత్యేకత ప్రదర్శిస్తుంది. విప్రో కన్స్యూమర్ కేర్, లైటింగ్, కమర్షియల్ , ఇన్స్టిట్యూషనల్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , బిజినెస్ హెడ్ అనుజ్ ధీర్ మాట్లాడుతూ, ఆధునిక కార్యాలయాలు కేవలం పని చేసే ప్రదేశాలు మాత్రమే కాకుండా, సహకారం మరియు సృజనాత్మకతకు దోహదపడే స్థలాలుగా మారాలి. మైవిప్రోవర్స్ హైదరాబాద్ ఈ దృష్టిని ప్రతిబింబిస్తుంది. మా స్మార్ట్ లైటింగ్ మరియు సీటింగ్ సొల్యూషన్లు ఉద్యోగుల మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వారి ఉత్పాదకతను పెంచుతాయి అని అన్నారు.

# జూనో జనరల్ ఇన్సూరెన్స్ తన టాకింగ్ జీబ్రా ప్రచారముతో రోడ్డు భద్రతకు జీవం

హైదరాబాదు, మేజర్ న్యూస్: ఇదివరకు ఎడెల్విస్ జనరల్ ఇన్సూరెన్స్ అని పిలువబడిన జూనో జనరల్ ఇన్సూరెన్స్, కొత్త-తరం డిజిటల్ ఇన్సూరర్, ట్రాఫిక్ నియమాలను అనుసరించడము యొక్క ప్రాముఖ్యతను గురించి వాహనదారులు పాదచారులకు అవగాహన కలిగించటానికి, ఒక ఆకర్షణీయమైన మరపురాని విధానములో ది టాకింగ్ జీబ్రా అనే ఒక ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. జనవరి 16 నుండి జనవరి 25 వరకు జరిగే ఈ కార్యక్రమము సురక్షితమైన రోడ్ల కొరకు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించుటకు జూనో జనరల్ ఇన్సూరెన్స్ యొక్క నిబద్ధతలో భాగము ఇది రోడ్డు రవాణా జనవరి నెలను రోడ్డు భద్రత నెలగా రహదారుల మంత్రిత్వశాఖ (ఎంఓఆర్‌టిహెచ్) ప్రకటనకు అనుగుణంగా ఉంటుంది.

టాకింగ్ జీబ్రా ప్రచారము ద్వారా, రోడ్డు ప్రమాదాలను తగ్గించుట బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగ సంస్కృతిని పెంచుటపై జాతీయ దృష్టిని విస్తరించటం జూనో లక్ష్యము.షనాయ్ ఘోష్, ఎండి సిఈఓ, జూనో జనరల్ ఇన్సూరెన్స్ ఇలా అన్నారు, రోడ్డు భద్రత అనేది కీలకమైనది పంచుకునే బాధ్యత మరియు జూనో వద్ద మేము నిలిచిపోయే, సానుకూల మార్పును సృష్టించే కార్యక్రమాలను ప్రారంభించుటకు అంకిత భావం కలిగి ఉన్నాము. ది టాకింగ్ జీబ్రా ప్రచారము వీధులలో సాను కూల ప్రవర్తనను ప్రోత్సహించుటకు, డ్రైవింగ్ వర్గము పాదచారుల కొరకు వినోదాన్ని విద్యతో కలిపే మా ప్రత్యేకమైన విధానము. కార్ ఇన్సూరెన్స్ ప్రీమియం పై డిస్కౌంట్స్ తో మంచి డ్రైవింగ్ ప్రవర్తనను ప్రోత్సహించే మా టెలీమా టిక్స్-ఆధారిత పే-హౌ-యు-డ్రైవ్ (పిహెచ్‌వైడి) తో ప్రవర్తనాత్మక మార్పుపై ప్రభావం చూపుటకు బహుమతులను ఉపయోగించి అవగాహనకు మించి ఒక అడుగు ముందుకు వేశాము అని తెలిపారు. షనాయ్ ఘోష్, ఎండి సిఈఓ, జూనో జనరల్ ఇన్సూరెన్స్ ఇలా అన్నారు, రోడ్డు భద్రత అనేది కీలకమైనది పంచుకునే బాధ్యత జూనో వద్ద మేము నిలిచిపోయే, సానుకూల మార్పును సృష్టించే కార్యక్రమాలను ప్రారంభించుటకు అంకితభావం కలిగి ఉన్నాము. సులభంగా, ఖచ్చితంగా ఉండే బ్రాండ్ గా, ఈ అంశానికి జీవం పోయటానికి అది రోడ్లపై ఎలా సానుకూల మార్పును కలిగిస్తుందని చూడటానికి ఉత్సాహంగా ఉన్నాము. ఈ ప్రచారము డ్రైవర్లు నడిచేవారికి వర్తించే వినూత్నమైన సృజనాత్మకమైన శీర్షికలను ప్రవేశపెట్టడం ద్వారా పాదచారుల భద్రతా సమస్యలను పరిష్కరిస్తుంది.

# మేడ్చల్, శామీర్ పేట్‌కు మెట్రో లైన్ అనుమతి. ఎండికి కృతజ్ఞతలు తెలిపిన పాతూరి బృందం

హైదరాబాద్ : మేజర్ న్యూస్ : హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ని హైదరాబాద్ లోని కార్యాలయంలో మేడ్చల్, షామీర్ పేట్ వరకు మెట్రో రైల్ మంజూరు చేయడం, వెంటనే డిపిఆర్ ను సిద్ధం చేయడానికి కార్యాచరణ చేపట్టడానికి చొరవ తీసుకున్న రెడ్డి ని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాతూరి సుధాకర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ బీజేపీ నాయకులు, క్రైటియా ప్రెసిడెంట్, లసియా ఇన్ఫోటిక్ ఇన్స్టిట్యూట్ ప్రా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. అదేవిధంగా మేడ్చల్ నగరంలోని బస్ డిపో నుండి డబిల్ పూర్ వరకు మెట్రో ను పొడిగించాలని, బస్ స్టేషన్లో మెట్రో రైల్ స్టేషన్, మెట్రో రైల్ వర్క్ షాప్ నిర్మాణం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విషయం లో ఎం డి సానుకూలంగా స్పందించి మెట్రో రైలుకు సంబంధించిన భూసేకరణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి సంబంధించిన కొంపల్లి, మేడ్చల్ డబిల్పూర్ వరకు స్టేషన్లకు కావాల్సిన భూ సేకరణ ఇతర వివరాలను తెలుసుకోవడం జరిగింది. మేడ్చల్ ప్రాంతం



శరవేగంగా మెట్రో ద్వారా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందని, ఎండి కి మరోసారి తమ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు .అవినాష్ చారి, నరేందర్ రజక, దొంతర బోయిన సాయి కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యదర్శిగా దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్





నాచారం, మేజర్‌న్యూస్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యదర్శిగా హెచ్‌బీ కాలనీ నివాసి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు బీసీ కులాల అభ్యున్నతికి పోరాడుతానని తెలిపారు. బీసీ సోదరులందరు తమ న్యాయమైన హక్కుల కోసం కలసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయమైన వాటా కోసం బీసీ సంక్షేమ సంఘాలు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, గొర్రెల, మేకల పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్‌కు ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ కృతజ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్, సత్యనారాయణ యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ

## అభినందించిన పలువురు



హైదరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ సచివాలయం అవుట్సోర్సింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికైంది. నూతనంగా ఎన్నికైన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ సంఘం అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ (దేవేందర్), తెలంగాణ సెక్రటేరియట్ ఔట్సోర్సింగ్ అధ్యక్షులు కట్ట.ం మేష్, ప్రధాన కార్యదర్శి అనితను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎస్. వేణుగోపాల్ రాజు, రవీందర్ నాయక్, అదనపు కార్యదర్శి ఎన్.సునీత, సి.బి.బలరాం, అనురాధ, సివి అనిల్ కుమార్, సృజన, ప్రేమ్కుమార్ లను సన్మానించారు. అనంతరం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల గురించి వినతి పత్రం సమర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయం

## కొలన్ హన్మంత్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృద్ధి సంక్షేమ ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం 18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ, నందనవనం కాలనీలో రోడ్ల ప్రారంభోత్సవానికి కుత్బుల్లాపూర్ నియయోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి, 18వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు 18వ డివిజన్ అభివృద్ధి ఎల్లవేళలా అండగా ఉంటామని డివిజన్ అభ్యున్నతికి ఎల్లవుడు కాంగ్రెస్ ప్రభుత్వం తొడ్పాటు అందిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, ఎన్ఎంసి కార్పొటర్లు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆగం పాండు, ఎన్ ఎన్ సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, సత్తి రెడ్డి, సీతారాం రెడ్డి, శంకర్, చౌదరీ, బల్ రెడ్డి, నాగరాజు యాదవ్, రాము, జితయ్య, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




ఆల్వాల్, లో త్రిమూల్ గేరీ లోని హ్యుందాయ్ క్రీట ఇ. వి షో రూమ్ ని ప్రారంభించిన కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి.కార్యక్రమం లో హ్యూన్డాయి షో రూమ్ బృందం నుండి కృతర్త్ (కూ ), అంజాద్ ఖాన్(బ్రాంచ్ హెడ్ ), మాతే ప్రవీణ్, నాయకులు సాజీద్, ప్రేమ్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ముఖ్యం కాదు-సేవే తన లక్ష్యం

● అందరివాడు పీవీ రమణ ● ఘనంగా జన్మదిన వేడుకలు ● ఏకాంబరేశ్వర ఆలయంలో ఘనంగా పూజలు ● పరమ శివుని తీర్థ ప్రసాదాలు స్వీకరణ ● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శుభాకాంక్షలు ● పార్టీలకతీతంగా తరలివచ్చిన నేతలు ● పూలమాలలు వేసి, బొకేలు అందజేసి, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు ● అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన పీవీ శ్రీరమణ







కూకట్ పల్లి, మేజర్ న్యూస్: అందరికీ అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నేపథ్యం అయినది. మంచికి మారుపేరు మంచినీ ఆస్వాదించే మంచితనం పరుల మేలుకోరే అజాత శత్రువు, పరోపకారి నిరంతరం పేదల కోసం పరితపించే నాయకుడు పీవీ రమణ జన్మదినం సందర్భంగా పార్టీలకతీతంగా, వర్గాల కతీతంగా తరలివచ్చి పివి శ్రీ రమణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పివి శ్రీ రమణ జన్మదిన సందర్భంగా కంచి కామకోటి పీఠం వారి కామాక్షి సహిత ఏకాంబరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దూసకంటి ప్రవీణ్ శర్మ ఘనంగా స్వాగతం పలికి పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు పివి శ్రీ రమణ ఇంటికి చేరుకొని బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మధ్యాహ్నం సమయంలో మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కపిల్ రాజ్ లు పివి శ్రీ రమణ చేత కేక్ కట్ చేయించి, ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు పార్టీలకతీతంగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వ్యాపారస్తులు జర్నలిస్టులు అధికారులు అనధికారులు సైతం పివి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జన్మదినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర చారి, కూకట్ పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, యువజన విభాగమ అధ్యక్షులు జన్ను సాయి, శ్రీకాంత్ రాజ్, సాయి ఆకెళ్ళ, కాంగ్రెస్ నాయకులు కపిల్ రాజ్, అంబాల మహేష్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, మాగ్దూం, కొండల రావు, ఆసిఫ్ ఖాన్, సత్యనారాయణ, సనత్ నగర్ ప్రసాద్, కేబుల్ ప్రసాద్, ఆదినారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గతంలో ప్రారంభించిన అభివృాఎద్ధి పనులను పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు అధికారులకు సూచించారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు నూతన క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే నూతన పనులకు సంబంధించి ఇటీవలే ఎండి కలిసామన్నారు. దీనికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృాఎష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పైప్ లైన్లకు సంబంధించి జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయ పరుచుకుంటూ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడా కూడా ప్రజలకి ఇబ్బందులు కలగకుండా వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం ప్రభాకర్ ,మెగా ఇంజనీరింగ్ నుంచి అజయ్ అధికారులు పాల్గొన్నారు...

## అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు,సంక్షేమ పథకాలు

### : కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా హాఫీజ్ పేట్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతి ఒక్క రికి రేషన్కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరందేర్ గౌడ్, సత్తార్, సయ్యద్ తహెర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వార్డు సభల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగస్వామ్యమై అర్హులకు సం క్షేమ పథకాలు అందేలా కృాఎషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతి ఒక్క రికి రేషన్కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృాఎషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పట్టణ గ్రామ సభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి వార్డ్ కార్యాలయంలో నేటి నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే సభలను వినియోగించుకొని రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని, ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు చేయని వారు గ్రామాల్లో 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 75 గజాల స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ.5 లక్షలు ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నగేష్ నాయక్, నాయకులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముస్రాఫ్, రెహ్మాన్, రాజు, కిట్టు, నరేష్, ప్రభు, మొయిన్, శ్రీనివాస్ గౌడ్, అంజద్, ఖాజా, ముక్తార్, మాణిక్యప్ప, రాజేష్, శంకర్, శశిరేఖ, అనిత, లక్ష్మీ, శ్రీజ రెడ్డి, ప్రేమ, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఎల్బీనగర్ సిఐకి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కళాశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వాహకులతో పాటు సిబ్బంది ఫీజుల విషయంపై విద్యార్థులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ సిఐ వినోద్ కుమార్, ఎస్సై శేఖర్ రెడ్డి లకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి. లింగోజిగూడ డివిజన్ లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో 7 వేల రూపాయల ఫీజు చెల్లించలేదని పరీక్ష రాయనీయకుండా ఆరుబయట కూర్చోబెట్టిన సంఘటనను స్థానిక కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి దృాఎష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ తో మాట్లాడి పరీక్ష రాసే విధంగా కృాఎషి చేశారని ఆయన తెలిపారు. ఇకముందు కార్పొరేట్ విద్యా సంస్థలు కళాశాలలో విద్యార్థులను ఫీజు విషయంలో వేధించవద్దని వారి తల్లిదండ్రులను పిలిచి ఫీజు అడగాలని వారు కోరారు. తక్షణమే పిల్లలను బయట కూర్చోబెట్టిన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సిఐని కోరినట్లు తెలి పారు. సిఐ సానుకూలంగా స్పందించి ఫీజుల విషయంలో విద్యార్థులను వేధి స్తున్న సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్సం శ్రీధర్ గౌడ్, శ్రీనాథ్ రావు,రోహిత్, నరేందర్ పాల్గొన్నారు.

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాలనీలలో అధికారులు, కార్పోరేటర్‌తో కలిసి

# పర్యటించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జిహెచ్‌ఎమ్‌సి జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్యలు స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తో కలిసి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి కాలనీలలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వైదేహినగర్ సాయిబాబా ఆలయం నుంచి శివాలయం వరకు రోడ్డు గుంతలు పడి భక్తులకు, కాలనీ వాసులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని వెంటనే నూతన రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కార్పోరేటర్ కోరారు. సాహెబ్‌నగర్ శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపాన్ని మరమ్మతులు

**సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

చేయించి నూతన రంగులు వేయించాలని, సాహెబ్‌నగర్‌లోని మహిళా సంక్షేమ సంఘం భవనమునకు ప్రహారీ గోడ, మరమ్మతులు చేయించాలన్నారు. గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ లో ఉన్న మట్టి రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణం చేయాలని, సాహెబ్‌నగర్ సబ్ స్టేషన్ నుంచి గాయత్రినగర్ ఫేస్ – 4 వరకు రోడ్డు నిర్మాణం చేయాలని, సాహెబ్‌నగర్ పెద్ద స్మశాన వాటిక లోని చెత్తా చెదారాలు తొలగించి సుందరీకరణ చేయాలని, సాహెబ్‌నగర్ క్రాంతి యువజన సంఘంలో నిర్మిస్తున్న సంక్షేమ సంఘం భవనమును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. విజయపురి మెడ్ ప్లస్ నుంచి మెడికల్ అండ్ హెల్త్ కాలనీ వరకు రోడ్డు గుంతలు పడి ఇబ్బందికరంగా ఉందని వెంటనే నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కార్పోరేటర్ లచ్చిరెడ్డి కమీషనర్ కేశవ్ పాటిల్‌ను కోరారు. స్పందించిన కమీషనర్ దశల వారిగా సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఇ ఆశలత, ఎసిపి విజయశ్రీ, డిఇ దామోదర్‌రావు, శానిటేషన్ డిఇ నీలిమ, హార్టికల్చర్ మేనేజర్ మేధ, ఏఈ రాజ్‌కుమార్, టి.పి.ఎస్ అక్బర్, శానిటేషన్ ఎస్ఎస్ అజీమొద్దిన్, వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఎ చంద్రశేఖర్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్ పార్కులను సందర్శించిన యూబీడీ అధికారులు

**▶▶ సంక్షేమ సమితి అభ్యర్ధనతో పార్కుల పరిశీలన ▶▶ సుందరీకరణ పనులు చేపడతామన్న డీడీ**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో మూడు పార్కులను మంగళవారం అర్బన్ బయో డైవర్సిటీ (యూబీడీ) పార్కుల విభాగం అధికారులు సందర్శించారు. కాలనీ సంక్షేమ సమితి వారి అభ్యర్ధన మేరకు అధికారులు ఇక్కడి సీ, డీ, ఎఫ్ బ్లాకుల్లోని పార్కులను సందర్శించి వసతులను పరిశీలించారు. ముఖ్యంగా పార్కుల్లో అవసరమైన క్రోటన్ మొక్కలు, పచ్చదనం కోసం కావాల్సిన లాన్‌ను వీలైనంత త్వరలో అందించి పార్కులను అందంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా యూబీడీ పార్కుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అదేవిధంగా పార్కుల్లో నడకదారి, ఓపెన్ జిమ్ పరికరాలు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం వారి పరిధిలోకి వస్తాయి కాబట్టి ఆ పనులు పూర్తయిన తర్వాత పార్కుల పచ్చదనానికి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. పార్కులను సందర్శించిన వారిలో అర్బన్ బయో డైవర్సిటీ పార్కుల మేనేజర్ విక్రమ్, పార్కుల సూపర్‌వైజర్ స్వామి, మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి తదితరులున్నారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి




### సిపిఎం కూకట్‌పల్లి బాలనగర్ మండల కమిటీలు పిలుపు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శ్రీశ్రీ నగర్ సిఐటియు ఆఫీసు వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి కష్టజీవుల గొంతుగా సిపిఐఎం రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరాడుతారన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని అన్నారు. కొలువలు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. కూలీలు ,అసంఘటిత రంగ కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయని అన్నారు. కౌలు రైతులకు గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదని వృత్తిదారుల సమస్యలు ఊబిలో కురుకు పోయాయని ఆన్నారు. అన్ని రంగాల ప్రజలు సంక్షోభంలో ఉన్నారని నిరంకశంగా పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించారన్నారు. ఆరు గ్యారెంటీలు అనేక వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం మాత్రం కావడం లేదని అన్నారు . పేదలు తలదాచుకోవడానికి జాగ్రత్త అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సిపిఎం అని అన్నారు. అనేక జిల్లాల్లో పోరాడుతున్నదని భూ పోరాటం నడిపిందని ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిర్దేశిందని నిర్వాసితులకు అండగా గెలిచిందన్నారు. లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించిందని గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచామన్నారు. పోడు సాగుకోసం, హక్కుపత్రాల సాధన పోరాటంలో అగ్రభాగాలను నిలిచిందని అన్నారు. ఆదివాసుల అటవీ హక్కులకై పోరాటం చేసిందని కార్మిక హక్కుల రక్షణ కోసం రైతన్న హామీల అమలు కోసం అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందించే ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం కృషి చేశామన్నారు. వ్యవసాయ కూలీల , కార్మికుల కనీస వేతన చట్టాల అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేసి సారథిగా నిలిచిందని సిపిఎం అని అన్నారు. విద్యార్థి, యువజన, మహిళ, మధ్యతరగతి ఉద్యోగులు, మైనార్టీలు అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారధ్యం వహించిందన్నారు. ప్రజల మధ్య సామరస్యపూరిత వాతావరణాన్ని దెబ్బతీసే మతోన్మాదంపై నికరంగా పోరు చేస్తు, లౌకిక ప్రజస్వామ్య భారతం కోసం పాటుపడుతున్నదని కొనియాడారు. ఈనెల 25 నుంచి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం రాష్ట్ర4 వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. శ్రీను పి.ధర్మారావు ఎలీషా, నరసింహ, రాములు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

### శబరిమలైలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రేవూరి భాస్కర్ గురుస్వామి



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః ఏలూరు నగరం శనివారపుపేట రోడ్డు శాతవాహననగర్ 5వ రోడ్డులోని తపన ఫౌండేషన్ ఆఫీసు రోడ్డువద్దగల వి. లక్ష్మినారాయణ నివాసంవద్ద రేవూరి భాస్కర్ గురుస్వామి ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని,సర్వ మాల ధారణ స్వాములకు, భవానిలకు, మకర జ్యోతి దర్శనమునకు వెళ్ళు అయ్యప్ప భక్తులకు డిసెంబర్ నెల 15వ తేదినుంచి జనవరి,5వ తేదివరకు దాతల సహకారంతో తన గురువు గారైన మధు నంబూద్రి గురుస్వామి ఆశీస్సులతో 25వ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్‌లోని 5వ రోడ్డు ఏదురుగా అమ్మలో వీధిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని రేవూరి భాస్కర్ గురుస్వామి తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అయ్యప్పస్వాములనుంచి,సివిల్ స్వాములనుంచి విశేషస్పందన లభించిందని,శ్రీఅయ్యప్ప జ్యోతి దర్శనంకుకూడా ఏలూరు నగరంనుంచికూడ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి,శ్రీఅయ్యప్పస్వామివారిని ఎంతో భక్తిభావంతో,మనసారా దర్శించుకుని తమ జీవితాలను అయ్యప్పస్వాములు ధన్యం చేసుకున్నారని రేవూరి భాస్కర్‌స్వామి తెలిపారు. మకర జ్యోతి రోజున శబరిమలైలో అయ్యప్పస్వామివారి జ్యోతి దర్శనం భక్తులందరిని ఎంతో భక్తితన్మయత్వంలో ముంచేత్తిందన్నారు.

### ఈస్ట్ చంద్రగిరి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**ఎమ్మెల్యేకు కాలనీవాసుల వినతి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ చంద్రగిరి కాలనీ వాసులు మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయం లో కలిసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ..తమ కాలనీలో మంచి నీటి సరఫరాలో జాప్యం జరగుతుందని, వారం రోజులైనా మంచినీరు సరఫరా జరగడం లేదని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, జలమండలి జీఎంతో ఫోన్ లో మాట్లాడారు. ఈ సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలనిచూపాలని, క్రమం తప్పకుండా తాగు నీటి సరఫరా చేయాలని ఎమ్మెల్యే, జలమండలి అధికారులను ఆదేశించారు.

### ఆకట్టుకున్న అన్నమరాజు ప్రబాకర్‌రావు ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం శ్రీ కృష్ణ దేవరాయనగర్ కాలనీలో నెలకొన్న శ్రీ నరసింహ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం – తిరుమల తిరుపతి దేవస్థానం– హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సంయుక్త సారధ్యంలో ప్రవచన సప్తాహ మూడవ రోజు కార్యక్రమం లో భాగంగా వరాహావతారం, జడ భరతుడు ప్రవచనంతో ప్రారంభమయింది. కార్యక్రమానికి దేవాలయం తరుపున కార్యదర్శి జానకి రామారావు, జాయింట్ సెక్రటరీ రాఘురాం దేవాలయం కార్యవర్గం తరపున వచ్చిన భక్తుల సమక్షంలో ప్రవచన కర్త అన్నమరాజు ప్రభాకర్‌రావు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రవచన కార్యక్రమాన్ని రఘురాం సహకారంతో ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ధర్మాచార్య శ్రీ రాములు ప్రవర్తన కర్తలతో సమన్వయం చేసి ఏడు రోజుల కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు హాజరై ప్రవచన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దేవాలయం తరుపున కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# అత్యాధునిక వైద్యవిధానాలతో శిశువులకు శ్రీరామరక్ష,

- పిల్లలకు కీహోల్, రోబోటిక్ శస్త్రచికిత్సలు,
- కొత్త మార్పులను వైద్యులు అందిపుచ్చుకోవాలి,
- కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో రెండురోజుల సదస్సులో సీనియర్ వైద్యులు



హైదరాబాద్,మేజర్ న్యూస్: నవజాత శిశువుల్లో కొందరికి వచ్చే సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయని, వాటికి చికిత్సలు చేసేటప్పుడు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తే ఫలితాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయని సీనియర్ వైద్య నిపుణులు చెప్పారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జన్స్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ప్రాంగణంలో రెండు రోజుల పాటు తొమ్మిదో వార్షిక సదస్సు నిర్వహించారు. దీనికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నుంచి సుమారు 125 మంది వరకు చిన్న పిల్లల శస్త్రచికిత్స నిపుణులు హాజరయ్యారు. సదస్సుకు చీఫ్ ప్యాట్రన్గా డాక్టర్ టి.వి. మధుసూదనమూర్తి వ్యవహరించారు. ఛైర్మన్గా డాక్టర్ హరీష్ జయరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ కె.టి. మందాకిని, కోఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ ఎం.యోగ నాగేందర్ వ్యవహరించారు. ఈ సదస్సులో పలువురు సీనియర్ వైద్యులు తమ అనుభవాలను వివరించారు. అలాగే, చిన్నపిల్లల శస్త్రచికిత్సలలో వస్తున్న అత్యాధునిక విధానాలు, వాటిని అనుసరించాల్సిన పద్ధతులను తెలియజేయడంతో పాటు.. మినిమల్లీ ఇన్వేజివ్ (కీహోల్) శస్త్రచికిత్సలు, రోబోటిక్ శస్త్రచికిత్సలు చేసే విధానాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ, నవజాత శిశువులు అనగానే చాలా సున్నితంగా ఉంటారు. వారి అంతర్గత అవయవాలన్నీ ఇంకా పూర్తిగా రూపొందవు. కానీ ఒక్కోసారి వాటిలోనే చాలా తీవ్రమైన లోపాలు ఉంటాయి. వాటిని సరిచేయడానికి మనం చేసే శస్త్రచికిత్సల విషయంలో అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించాలి. పీడియాట్రిక్ యూరాలజీ, పీడియాట్రిక్ కార్డియాలజీ లాంటివాటితో పాటు అన్ని విభాగాల్లోనూ పిల్లలకు అత్యుత్తమ పరిష్కారాలను అందించాలి. వీళ్లకు ఆపరేషన్లు చేసేటప్పుడు అత్యంత నైపుణ్యం ఉండాలి. కిడ్నీలకు సంబంధించి చికిత్సలు చేసేటప్పుడు వీలైనంత వరకు కిడ్నీలను సంరక్షించడానికి ప్రయత్నించాలి. ఇలాంటి సదస్సులలో పాల్గొనడం ద్వారా సరికొత్త నైపుణ్యాలను పెంచుకునేందుకు అవకాశం ఉంటుంది. పీడియాట్రిక్ శస్త్రచికిత్సలలో సూపర్ స్పెషాలిటీ చేయడం ద్వారా.. మార్జిన్ ఆఫ్ ఎర్రర్ను దాదాపుగా శూన్య స్థితికి తీసుకురావడా నికి అవకాశం ఉంటుంది. ఎలాంటి చిన్న పొరపాట్ల కు ఆస్కారం ఇవ్వకూడదు. ఇందులో భాగంగా కొత్త టెక్నాలజీలను అలవాటు చేసుకోవాలి. వీటిలో ప్రధానంగా లాప్రోస్కోపిక్ సర్జరీ, రోబోటిక్ సర్జరీలు ఉన్నాయి. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఇప్పుడు పీడియాట్రిక్ రోబోటిక్ సర్జరీలు చేసే అవకాశం కూడా ఉంది అని తెలిపారు.

## నేటినుంచి తాళ్ళగడ్డ కబడ్డీ స్టేడియంలో శ్రీమడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు-సీమల ఆశోక్ పహిల్వాన్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రజక కులస్థుల కుల గురువు అయిన శ్రీ మడేల రాజస్వామి పేరిట ఈనెల 21వ తేదినుంచి 23వ తేదివరకు మడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం సాయంత్రం కార్వాన్ తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాములు,సీమల జ్ఞానేశ్వర్ పహిల్వాన్,సీమల ఆశోక్ పహిల్వాన్,సి, నర్సింగ్ పహిల్వాన్,సదా పహిల్వాన్, సీమల వెంకటేష్ పహిల్వాన్, కట్టా లింగం పహిల్వాన్,రెజ్లింగ్ ఇంటర్నేషనల్ రెఫరీ కోచ్ అనిల్ మాన్, తెలంగాణ బి.సి.చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సీమల శంకర్ తదితరులు పాల్గొని లాంచనంగా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు సీమల ఆశోక్ పహిల్వాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు సీమల ఆశోక్ పహిల్వాన్ మాట్లాడుతూ శ్రీమడేల రాజస్వామి గొప్ప శివ భక్తుడని,ఆయనకు ఎంతో భక్తి ఉందని, ఆయన గురువు బసవేశ్వరుడని ఆయన చెప్పారు. ఆనాడు ఏల్లమ్మ అమ్మవారి బట్టలు ఉతికి బట్టల మూట కట్టుకుని వెళ్ళుతుండగా, ఓ వ్యక్తి అనుకోకుండా ఆ మార్గంలో బట్టలమూటమీద చెయ్యి పెట్టడంతో, ఒక్కసారిగా శ్రీమడేల రాజస్వామి ఉగ్రరూపం దాల్చి, అతని తల నరికివేశాడని, ఏనుగునుసైతం తమ కుల గురువు ధాటికి తట్టుకోలేక చనిపోయిందని,ఈవిషయం రాజు గారికి ప్రజలు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అందుకు రాజు వెంటనే మడేల రాజస్వామి గురువు అయిన బసవేశ్వరుడికి పిలిచి,అతని శిష్యుడి ఆరాచకాల గురించి, ఫిర్యాదు చేయడం జరిగిందని, మీ శిష్యుడివద్ద అంత గొప్ప మహిమ ఉంటే, చనిపోయిన వ్యక్తి,ఏనుగులను తిరిగి బతికించమని రాజు విన్నవించడం జరుగుతుందన్నారు. అందుకు గురువు ఆజ్ఞ మేరకు మడేల రాజస్వామి వెంటనే తనవద్దనుంచి విభూదిని వాటిమీద చల్లడంతో, ఒక్కసారిగా చనిపోయిన మనిషి, ఏనుగు తిరిగి బతకడంతో, ఒక్కసారిగా రాజు,ప్రజలుసైతం మడేల రాజస్వామిలోనున్న భక్తికి మెచ్చుకుంటారని ఆయన తెలిపారు. రెజ్లింగ్ క్రీడలో నిజాం సర్కార్ పాలనలో సీమల మైసయ్య సాలర్‌జంగ్ మ్యూజియంలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటిచెప్పారని ఆయన గుర్తు చేశారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ కుస్తీ పోటీల్లో కార్వాన్ నియోజకవర్గంనుంచేగాక, సగరంలోని పలు ప్రాంతాలనుంచికూడ రెజ్లింగ్ ఆటగాళ్ళు పాల్గొంటున్నట్లు ఆశోక్ పహిల్వాన్ తెలిపారు. ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డి,కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ తోపాటు పలువురు కార్పొరేటర్లు,అధికారులు తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## టిజిఓ హైదరాబాద్ జిల్లా శాఖ నూతన డైరీలను ఆవిష్కరించిన ఐఏఎస్ -ఐపిఎస్ అధికారులు సురేందర్ మోహన్-డి.ఎస్.చౌహాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని రవాణా శాఖ కమీషనర్ సురేందర్ మోహన్‌గారు,రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్‌గారి చేతుల మీదుగా నూతన సంవత్సర డైరీని ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా డైరీని ఆవిష్కరి ంచిన ఐ.ఏ.ఎస్.,ఐ.పి.ఎస్. అధికా రులను ఎం.బి. కృష్ణా యాద వ్‌తోపాటు జిల్లా శాఖ కార్యదర్శి ఎం.అబ్దుల్ ఖాదర్,ఉపాధ్యక్షులు ఏన్జీలారెడ్డి, కోశాధికారి రమణ, ఆర్గనైజింగ్ సెక్రెటరి గౌస్,ఆఫీస్ సెక్రెటరి గోపాలకృష్ణ తదితరులు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రారంభంలో ముఖ్య అతిథులను ఎం.బి.కృష్ణా యాదవ్ ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.




## ముగ్గుల విజేతలకు మేయర్ బహుమతుల ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండగ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లో నిర్వహించిన వాట్సప్ ముగ్గుల విజేతలకు మేయర్ గద్వాల విజయలక్ష్మి బహుమతులను ప్రధానం చేశారు. డివిజన్లోని మేల్కోటి పార్కులో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు జిహెచ్ఎంసి అధికారులు, డివిజన్ కాంగ్రెస్ నేతలు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సంక్రాంతి అంటేనే మహిళలకు ఇష్టమైన పండుగ అన్నారు. ముగ్గులకు రంగులు అద్ది, తమ ఇండ్లకు పండుగ శోభను సంతరించే బాధ్యత మహిళల చేతుల్లోనే ఉంటుందన్నారు. అందమైన ముగ్గులతో మహిళలు సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుతారని తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. వినూత్న రీతిలో ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం గొప్ప విశేషం అన్నారు. ఇంటి ముందర చేసిన ముగ్గులకు టెక్నాలజీని ఉపయోగించి పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించిన కార్పొరేటర్ దంపతులు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సత్కారం



ఛత్తీఘడ్ రాయాపూర్ లో ఆంధ్రా అసోసియేషన్ ఆధ్వర్యం లో గాయకుడు త్రినాధరావు ను ఘనంగా సత్కరించారు.జీ.స్వామి కే యస్ ఆచార్యులు మోహన్ కే.నాయుడు టీ. శ్రీనివాస్ రెడ్డి - సంస్థ ప్రతినిధులు త్రినాదరావు ను సత్కరించారు : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## మార్షల్ అవార్డ్స్



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు కరాటే వంటి ఆత్మరక్షణ క్రీడలలో శిక్షణ ఇప్పించాలని హైకోర్టు న్యాయవాది సతీష్ మనోహర్ అన్నారు మంగళవారం ఆదర్శనగర్ లోని బిర్లా ప్లానిటోరియంలో కేశవ్, కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లికి చెందిన ఆర్కే కరాటే అకాడమీ మాస్టర్ రాజ్ కుమార్ ఉత్తమ మాస్టర్ అవార్డును అందుకోగా సంస్థ చిన్నారులు భువన తేజ రిషి కుమార్ అభిరామ్ కారుణ్య రైసింగ్ గా నిలిచి బాల పురస్కారాలను కైవసం చేసుకున్నారు

# ‘హాసం’ రాజా ‘ఆపాత మధురం -2’ పుస్తకావిష్కరణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ పాత్రికేయులు, మ్యూజికాలజిస్ట్, ‘హాసం‘ సంపాదకులు దివంగత రాజా రాసిన ‘ఆపాతమధురం -2’ పుస్తకాన్ని ఆయన కుమార్తెలు శ్రేష్ఠ, కీర్తన ప్రచురించారు. ఈ పుస్తకావిష్కరణ సభ జనవరి 21, మంగళవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ - సన్ షైన్ హాస్పిటల్‌లోని భవనం శ్రీనివాసరెడ్డి ఆడిటోరియంలో రస హృదయుల సమక్షంలో జరిగింది.

‘ఆపాత మధురం -2’ పుస్తకాన్ని డాక్టర్ గురవారెడ్డి ఆవిష్కరించి తొలి ప్రతిని ప్రముఖ సంగీతాభిమాని, విశ్లేషకులు జె. మధుసూదన శర్మకు అందచేశారు. అనంతరం డాక్టర్ గురవారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ, “రాజా గారి ఆధ్వర్యంలో వచ్చిన ‘హాసం’ పత్రిక అంటే నాకెంతో ఇష్టం. అలానే ఆయన నిర్వహించిన వెబ్ సైట్ అంటే కూడా నాకెంతో మక్కువ. దానిని పునరుద్ధరించాల్సిందిగా వారి పిల్లలను కోరుతున్నాను. నాకు తెలిసి రాజా... తెలుగువారికి బినాకా గీత్ మాల అమీన్ సయానీ లాంటి వారు. ఆయన రాసిన ‘ఆపాత మధురం‘ తొలి భాగాన్ని నేను, పామర్రులోని నా స్నేహితురాలు డాక్టర్ భార్గవితో కలిసి ప్రచురించాను. ఇలా పుస్తకాలను ప్రచురించాలనే కోరిక నాకు మా బావ డాక్టర్ వర్రపసాద్ రెడ్డి నుండి అబ్బింది. రాజా గారు మరికొంతకాలం మనతో ఉండి ఉంటే 1971 వరకూ వచ్చిన పాటలను కూడా విశ్లేషించి ఉండేవారు. కనీసం ఆ పనిని మధుసూదనశర్మ గారు చేస్తే, దానిని పుస్తకంగా తీసుకొచ్చే బాధ్యతను నేను స్వీకరిస్తాను“ అని అన్నారు.

ఆత్మీయ అతిథి సి.మృణాళిని మాట్లాడుతూ, “రాజాగారు పాటను సంగీతపరంగా, సాహిత్యపరంగా లోతైన విశ్లేషణ చేసేవారు. సంగీత దర్శకుల బాణీని, గీత రచయితల పదాలను జాగ్రత్తగా గమనించి, వాటిని గురించి వివరించేవారు. ఇలాంటి విశ్లేషణల కారణంగా మన పద సంపద పెరుగుతుంది. సాహిత్యాన్ని ఎంతో పరిశోధన చేయబట్టే ఆయన అంతాలా దానిని వివరించే వారు అనిపిస్తుంది. ఓ పాటను అర్థం చేసుకోవడానికి, ఆస్వాదించడానికి శ్రవణ సంస్కారం అవసరం. అది ఆయన విశ్లేషణల ద్వారా మనలో మరింతగా పెరిగే ఆస్కారం ఉంది. ఏయే లక్షణాలు పాటను గొప్పగా తీర్చిదిద్దుతాయనేది రాజా గారు చెప్పగలిగేవారు. సహజంగా సంగీత దర్శకుడు, గీత రచయిత, గాయకుడు వారి పరిధిలోనే వాటిని గురించి చెప్పగలరు. కానీ రాజా ఆ ముగ్గురిని కలగలిపి లోతుగా విశ్లేషించేవారు. పాట మీద నిరంతరం పరిశోధన చేసిన రాజా గారు లాంటి వారు బహు అరుదు. పాటను విశ్లేషించే క్రమంలో ఆయన రసజగత్తులో పడిపోవడమే కాదు మనమూ అందులో పడిపోయేలా చేసేవారు. ఈ పుస్తకంలో ప్రతి పాటతో పాటు క్యూ ఆర్ కోడ్ పెట్టడం అనేది మంచి ప్రయత్నం. పాట గురించి చదవడంతో పాటు దానిని వినే ఆస్కారం కలిగించడం బాగుంది” అని అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ మాట్లాడుతూ, “పాట ఎప్పుడు పుట్టింది? ఎలా పుట్టింది? అనే వివరాలను ‘పాట’ అనే కార్యక్రమం ద్వారా అందించాలని అనుకున్నాను. అందుకు నాకు సంపూర్ణ సహకారం అందిస్తానని రాజా గారు మాట ఇచ్చారు. కానీ దానిని నెరవేర్చకుండానే ఆయన మనల్ని విడిచి వెళ్ళిపోయారు” అంటూ వాపోయారు. ఇప్పుడు ఇక్కడ మన మధ్య ఉన్న మధుసూదన శర్మ గారైనా... నెక్స్ట్ జనరేషన్ కు తన దగ్గర ఉన్న సమాచారాన్ని అందించాలని ఆర్.పి. పట్నాయక్ కోరారు.

మ్యూజికాలజిస్ట్ రాజాతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని, ఈ పుస్తక ప్రచురణ కర్త డాక్టర్ వర్రపసాద్ రెడ్డి ఆహుతులకు తెలిపారు. రాజాకు సంగీతం పట్ల ఉన్న పట్టు తెలిసిన వ్యక్తిగా ఆయన సంపాదకత్వంలో ‘హాసం‘ పత్రికను ప్రారంభించానని, అయితే అనివార్య కారణంగా దానిని ఆపివేయాల్సి వచ్చిందని, చాలా మంది ఇప్పటికీ హాసం పత్రిక ఆగిపోవడానికి కారణాలు అడుగుతుంటారని, రాజీ పడలేని రాజా మనస్తత్త్వం కారణంగానే ఆ పత్రికను తాను ఆపేశానని, రాజా గారు లేని ‘హాసం’ పత్రికను తీసుకురావడం తనకు ఇష్టం లేకపోయిందని వర ప్రసాదరెడ్డి తెలిపారు. ఇప్పటికీ హాసం ప్రచురణలు పేరుతో పుస్తకాలను ప్రచురిస్తున్నామని అన్నారు. రాజా రాసిన ‘ఆపాతమధురం -2’ పుస్తకాన్ని తీసుకురావడం కోసం అమెరికాలో ఉండే ఆయన కుమార్తెలు శ్రేష్ఠ, కీర్తన ఎంతో శ్రమించారని అంటూ వారిద్దరినీ వర్రపసాద్ రెడ్డి అభినందించారు. రాజాగారి తరహాలోనే ఆయన కుమార్తెలు తన మీద అభిమానంతో ఈ పుస్తకాన్ని తనకు అంకితం ఇవ్వడం పట్ల మధుసూదన శర్మ ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ గీత రచయిత భాస్కరభట్ల రవికుమార్ ‘హాసం‘ రాజాతో తనకున్న అనుబంధాన్ని తెలియచేశారు. ఈ పుస్తకం తీసుకు రావడానికి తమకు సహకరించి వారికి రాజా పెద్ద కుమార్తె శ్రేష్ఠ ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మ్యూజికాలజిస్ట్ రాజా వెబ్ సైట్‌ను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ మార్స్ పెట్ కేర్ డాగ్ షో మూడో ఎడిషన్‌ను ప్రకటించింది

హైదరాబాద్,మేజర్ న్యూస్: నగరంలోని మొట్ట మొదటి, పురాతన జంతు సంక్షేమ సంస్థలలో ఒకటైన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, పెంపుడు జంతువుల సంరక్షణ, పోషణలో అగ్రగామి మార్స్ పెట్ కేర్ లావ్ మై ఇండియా డాగ్ షో మూడో ఎడిషన్ను ప్రకటించాయి. ఈ డాగ్ షో ఈ నెల 25 శనివారం మధ్యాహ్నం 3 గంటలకు దోమలగూడ లోని చైతన్య విద్యాలయంలో (రామకృష్ణ మిషన్ పక్కన) జరుగుతుంది. డాగ్ షో కేవలం బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వార్షికోత్సవం మాత్రమే కాదు ,ఇండీ కుక్కల అందం , ప్రత్యేకమైన స్ఫూర్తిని హృదయపూర్వక వేడుకగా చేసుకుంటుంది. ఈ వార్షిక ప్రదర్శన ద్వారా బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మార్స్ పెట్ కేర్, తరచుగా విస్మరించే స్వదేశీ శునకాల సాటిలేని ఆకర్షణ, విశ్వసనీయత గురించి అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. డాగ్ షో అనేది ప్రతి స్వదేశీ కుక్కకు ప్రేమపూర్వకమైన యజమాని వచ్చేలా చూడటానికి ఒక ఉద్యమం. ఇక్కడ అవి మన జీవితాలకు తీసుకొచ్చే ప్రత్యేకమైన ఆనందం కోసం వాటికి విలువ ఇచ్చి, ఆదరిస్తారు.

ఈ సందర్భంగా బ్లూక్రాస్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు, ఛైర్పర్సన్ అమల అక్కినేని మాట్లాడుతూ,స్వదేశీ కుక్కలు మన సమాజంలో ఒక భాగంగా ఉన్నాయి. నగరాల్లో ఎక్కువ మంది తాము ఎంత ప్రత్యేకమో తెలుసుకోవడం అద్భుతం. స్వదేశీ కుక్కలు ప్రేమగా, అంకితభావం తో ఉండటమే కాకుండా కఠినమైన పరిస్థితులు తట్టకుంటుంది,నిర్వహణ వ్యయం కూడా తక్కువ. ఇవి ఏ ఇంటికైనా సరిగ్గా సరిపోతాయి. మార్స్ పెట్ కేర్ మద్దతుతో ’లవ్ మై ఇండీ డాగ్ షో’ ఈ అద్భుతమైన కుక్కల కోసం తమ ఇళ్లను, హృదయాలను తెరిచిన అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెస్తుంది. స్వదేశీ కుక్కలను తమ కుటుంబాలకు తీసుకొచ్చే బేషరతు ప్రేమను పంచుకోవడానికి, దత్తత తీసుకునేవారికి సహాయక సమాజాన్ని నిర్మించడానికి ఇది ఒక ప్రదేశం. మేము ఈ సంవత్సరం మూడో ఎడిషన్ కోసం సిద్ధమవుతున్నప్పుడు, పెరుగుతున్న మద్దతు, పెంపుడు తల్లిదండ్రులు పంచుకున్న స్ఫూర్తిదాయక కథలకు నేను చాలా ముగ్ధురాలినయ్యాను. జనవరి 25న మరిన్ని స్వదేశీ కుక్కలు వెలుగులోకి వచ్చి ఈ అద్భుతమైన లవ్ మై ఇండి కమ్యూనిటీని నిర్మించడం కొనసాగించడానికి నేను వేచి ఉండలేనని తెలిపారు. ఈ కార్యక్రమం పెంపుడు కుక్కల యజమానులకు... వారి స్వదేశీ కుక్కల ప్రత్యేకమైన కథలు, సాహసాలను పంచుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. స్వదేశీ కుక్కల హృదయపూర్వక ప్రదర్శన కోసం హాజరైనవారు ఎదురుచూడవచ్చు, వారి తెలివితేటలు, ఆకర్షణ, ప్రియమైన వ్యక్తిత్వాలను హైలైట్ చేస్తుంది. ఇంతకుముందు సంవత్సరాల లాగే నిర్వాహకులు కుక్కలన్నింటికీ సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని, నీరు, సురక్షితమైన




స్థలం, అత్యవసర పశువైద్య సహాయాన్ని అందిస్తారు. ఈ ప్రదర్శనలో విశ్వసనీయ భాగస్వామి అయిన మార్స్ పెట్ కేర్ ఇండియా స్పాన్సర్ చేసిన అనేక బహుమతులతో స్వదేశీ కుక్కలు పాల్గొనడానికి అనేక విభాగాలు ఉన్నాయి. ప్రవేశం ఉచితం అయినా రిజిస్ట్రేషన్ తప్పనిసరి. చైతన్య విద్యాలయం అందించిన పెంపుడు జంతువుల స్నేహపూర్వక వేదిక, ఈ కారుణ్య, జంతు-స్నేహపూర్వక లక్ష్యానికి మద్దతు ఇస్తుంది. మీరు మీ స్వదేశీ పెంపుడు కుక్కను ://./38 వద్ద నమోదు చేసుకోవచ్చు లేదా వివరాల కోసం సంస్థను సంప్రదించవచ్చు. హైదరాబాద్కు చెందిన మార్స్ పెట్ కేర్, బ్లూ క్రాస్ సంస్థలు తమ అర్థవంతమైన సహకారాన్ని కొనసాగిస్తున్నాయి.జంతు సంక్షేమం, కమ్యూనిటీ ఔట్ రీచ్, న్యాయవాదాలలో భాగస్వామ్య నైపుణ్యంతో,వారి భాగస్వామ్యం సానుకూల మార్పునకు అనుకూలమైన శక్తిగా ఉంది. మార్స్ పెట్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ సలిల్ మూర్తి★ మాట్లాడుతూ, ఇండీ డాగ్ షో మొదలుపెట్టినప్పటి నుంచి బ్లూక్రాస్ మాకు ఎంతో మద్దతు ఇస్తోంది. రెండు దశాబ్దాలుగా వారితో అనుబంధం ఉండడం గౌరవంగా భావిస్తున్నాను. మార్స్ పెట్ కేర్ ద్వారా పెంపుడు జంతువులకు ఒక మెరుగైన ప్రపంచాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కుక్కలు చాలా బలమైనవని, ప్రేమగా ఉంటాయని, అద్భుతమైన స్నేహితులని మార్స్ పెట్ కేర్ సర్వే 2024లో పాల్గొన్నవారిలో 70% మంది చెప్పారు.

# ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు టైగర్ రాజు



## యూనియన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సహకరించాలని కోరిన రాజు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు, తెలంగాణ టైగర్ గ్రూప్ అధ్యక్షులు కే.శోభరాజు (టైగర్ రాజు) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, యూనియన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సహకరించాలని రాజు కోరారు. 24 క్రాఫ్ట్స్ లో ఆర్టిస్ట్ యూనియన్ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఇందుకు ప్రభుత్వ సహాయం అవసరమని టైగర్ రాజు విజ్ఞప్తి చేశారు.

# జలమండలి ఎండీకి టీజీవో, టీఎన్జీవో డైరీల అందజేత



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ):టీజీవో, టీఎన్జీవో జలమండలి శాఖల ప్రతినిధులు ఎండీ అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తమ సంఘాల డైరీలను అందజేశారు. ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టి, సమర్థంగా బోర్డును నడిపిస్తున్న ఎండీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్, సెక్రటరీ, జలమండలి శాఖ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సెక్రటరీ చంద్రజ్యోతి, టీఎన్జీవో అధ్యక్షుడు మహేష్ కుమార్ పాల్గొన్నారు.

# సోషల్ భారతదేశం యొక్క మొదటి కో-వర్కింగ్ స్థలాన్ని ఎలివేట్ చేస్తుంది




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశం యొక్క ఇష్టమైన పొరుగు కేఫ్ అయిన సోషల్, దాని కో-వర్కింగ్ మోడల్ - సోషియల్ వర్క్సను 10 నగరాల్లో 50+ స్థానాలకు విస్తరించనున్నట్లు ప్రకటించింది. 10 సంవత్సరాల క్రితం దేశం యొక్క మొట్టమొదటి కో-వర్కింగ్ స్పేస్‌గా పరిచయం చేయబడింది, సోషల్ వర్క్స సాంప్రదాయ కార్యాలయాలకు ప్రత్యామ్నాయాన్ని కోరుకునే ఫ్రీలాన్సర్‌లు మరియు నిపుణుల కోసం రూపొందించబడింది. ఇప్పుడు, సోషల్ వర్క్సతో, సోషల్ తన పరిధిని కొత్త పరిసరాలు, పిన్‌కోడ్‌లకు విస్తరిస్తోంది, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, పూణే, హైదరాబాద్, ఇండోర్, లక్నో, చండీగఢ్, డెహ్రాడూన్ వంటి నగరాల్లో నిపుణులు సహకరించడానికి, సృష్టించడానికి మరియు అభివృద్ధి చెందడానికి డైనమిక్ వర్క్‌స్పేస్‌లను అందిస్తోంది. సోమవారం నుండి శుక్రవారం వరకు, ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుంది, సోషల్ వర్క్స సోషల్ యొక్క సిగ్నేచర్ వైబ్‌తో సజావుగా కార్యాచరణను మిళితం చేస్తుంది. మిలీనియల్స్ మరియు జెన్ -జెడ్తో ప్రతిధ్వనించేలా రూపొందించబడింది. ఇది ఉత్పాదకత, సృజనాత్మకత మరియు సంఘాన్ని పెంపొందించే వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఆధునిక కార్యస్థలాల కోసం ఒక విజన్సంవత్సరాలుగా, సోషల్ వర్క్స అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా మారింది, ఇక్కడ కనెక్షన్‌లు ఏర్పడతాయి. ఆలోచనలు రూపుదిద్దుకుంటాయి. విజయ గాథలు విప్పుతూనే ఉన్నాయి. ఫ్రీలాన్సర్ల నుండి వర్ధమాన వ్యాపారవేత్తల వరకు, స్పేస్ అన్ని స్థాయిల వెంచర్‌లను పెంపొందించింది.-చిన్న స్టార్టప్‌ల నుండి బోట్ , ఇవిఎం పాడ్‌క్యాస్ట్‌లు, ఫుడ్ టాక్ ఇండియా, లేజీ 8 వంటి ప్రముఖ కంపెనీల వరకు, ఇక్కడ వారి ప్రయాణాన్ని ప్రారంభించిన మరెన్నో. సోషల్ వర్క్స కళాకారులు, ఫ్రీలాన్సర్‌లకు సృజనాత్మక స్వర్గధామంగా ఉంది, వారికి కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, ఎదగడానికి ఒక వేదికను అందిస్తోంది. ఇది వర్క్‌ల విభాగంలో అత్యంత ఊహించని రీతిలో కనెక్షన్‌లు, భాగస్వామ్యాలు వృద్ధి చెందడాన్ని చూసింది, ఇది కేవలం కార్యస్థలం కంటే ఎక్కువగా ఉంటుంది-ఇది ఆలోచనలకు జీవం పోసే ప్రదేశం, సృజనాత్మకత వృద్ధి చెందుతుంది.

## బిసి రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి : లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ నర్రి స్వామి కురుమ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హై కోర్ట్ ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలను బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 50 శాతం రిజర్వేషన్ లు ప్రకటించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయాన్ని పాటించాలని తెలిపారు. సీనియర్ న్యాయవాది కిష్టగోని సదానందం మాట్లాడుతూ న్యాయవాదుల్లో సామాజిక న్యాయం కోసం లాయర్స్ ఫోరం ద్వారా పోరాటం కోసం నర్రి స్వామి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌న్యాయవాదులు పీతం ప్రదీప్, ధర్శన్, రావుల చెన్నారెడ్డి, కైసర్, సతీష్, బిక్షపతి, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాంప్రసాద్, వినోద్, సుమతి, స్వప్న పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అండ : ఎమ్మెల్యే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలుస్తున్నారని ఆ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇందుకు కార్యకర్తకు ఏ సమస్య ఉన్న తనకు తెలియపరచాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ కార్పొరేటర్ లు డివిజన్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టి పాలనలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నో ఉపయోగపడే పనులు చేశామన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే విధంగా కార్పొరేటర్లు, నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు. కెసిఆర్ హయాంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని.. నేడు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తిరిగి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇందుకు నాయకులు, కార్యకర్తలు కూడా తమ వంతు కృషి చేస్తూ పార్టీకి అండగా ఉంటూ కేసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్.. పగుడాల శిరీష బాబూరావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు.. మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, భిక్షపతి, శాకయ్య, సురేష్ యాదవ్, అలయ్య, అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సాయి బాబు చౌదరి, శ్యామల రాజు, రాములు, మక్కల నరసింగరావు, ప్రభాకర్, హరనాథ్, నరేంద్ర గౌడ్, జంగయ్య, సుధాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బొట్టు విష్ణు, సత్యం, ఎర్రబెల్లి సతీష్ రావు, రాజేష్ రాయ్, తిరుపతి , నరేష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు..

# నియోజకవర్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు రవికుమార్ యాదవ్ వినతి



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని డివిజన్ లలో చాల వరకు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అదేవిధంగా కార్యాలయాలు అన్ని తెరుచుకొని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని , ఇళ్లకు ,ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి ఉద్యోగులు ,వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలా మంది ఇదే విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. కాగా తక్షణమే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి వెంటనే రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. ఇందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా ఆర్కేపురం

- మామూళ్ల మత్తులో జీహెచ్ఎంసీ అధికారులు
- ప్రభుత్వ ఖజానాకు కుచ్చు టోపీ.. జేబులు నింపుకుంటున్న అధికారులు?
- నోటీసు కొట్టు.. క్యాష్ పట్టు





ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; అక్రమ నిర్మాణాలకు అడ్డాగా ఆర్కే పురం డివిజన్ మారింది. దీంతో ప్రభుత్వ ఖజానానికి గండి కొట్టి పెద్ద మొత్తం లో అధికారులు జేబులు నింపుకుంటున్నారు అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 60 గజాలలో గుడిసె వేసుకుంటే హడావుడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు దాదాపు వాసవి కాలనీ మెయిన్రోడ్డు లో 500 గజాల స్థలంలో ఏలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ రేకుల షెడ్డు నిర్మించి వ్యాపారం చేసుకునేందుకు సిద్ధమవుతున్నా అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి సరి పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత అధికారులే ఈ అక్రమ నిర్మాణానికి వత్తాసు పలుకుతున్నట్లు మున్సిపల్ సిబ్బంది చెవుతుండడం గమన్హారం.ఆర్కే పరం లోని రోడ్ నెంబర్ 5 లో దాదావు 600 గజాలు స్థలంలో నాలుగు షటర్లు నిర్మించి హోటల్ ప్రారంభించేందుకు నిర్మాణదారుడు సిద్ధమయ్యాడు.నగరంలో రేకుల షెడ్లకు అనుమతులు లేకుండా అధికారులు ఇస్తున్నారని, లంచాలకు అలవాటు పడి చూసి చూడనట్లు వదిలేయడంతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.హోటల్ ప్రారంభం అయితే ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని కాలనీవాసులు వాపోతు న్నారు. హోటల్ ప్రారంభమైతే మా కాలనీలో వాహనాల శబ్దం, కాలుష్యంతో ఇబ్బందులు తప్పవని అధికారులకు మొరపెట్టుకున్న చర్యలు తీసుకున్న పాపనా పోలేదు. ఇప్పటికైనా అనుమతులు లేని ఆ హోటల్ పై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి రేకుల షెడ్ల అక్రమ నిర్మాణాలు ఆర్కేపురంలో పదుల సంఖ్యలో ఉన్న ఎక్కడ కూల్చివేసిన దాఖలాలు లేవు. కేవలం నోటీసులు ఇచ్చి కూల్చివేస్తామని బెదిరించి క్యాష్ చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మురుగు.. పరుగు

## హయత్ నగర్ మండల ఆఫీస్ కాంపౌండ్‌లో డ్రైనేజీ వాటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మండల ఆఫీస్ కాంపౌండ్ లో మురుగునీరు పరుగులు పెడుతున్నది. ఈ కాంపౌండ్ కు ఆనుకొని ఉన్న బస్టాండ్ పక్కనే ప్రయాణికుల కోసం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ టాయిలెట్స్ నిర్మాణం సరిగా లేకపోవడంతో అక్కడ నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ అంతా మండల ఆఫీస్ కాంపౌండ్ లోపలికి చేరుతుంది. చేరిన మురుగునీరు అంతా కాలువల మారుతుంది. దీంతో ఇక్కడ ఉన్న మండల ఆఫీస్, ఎంపీడీవో, ఎంఇఓ ఆఫీస్ లకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఉండడంతో అనారోగ్యంతో వచ్చే రోగులకు కొత్త రోగాలు వచ్చేలా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ, మున్సిపల్, మండల అధికారులు పట్టించుకుని, సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు..

## ప్రజాపాలన దరఖాస్తు దారులకు

# న్యాయం చేయాలి

### -మంత్రి పొన్నం, కమీషనర్ ఇలాంబర్తిని కోరిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారికీ న్యాయం చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాల యంలో సమీక్ష సమావేశం అనంతరం ఆయన, మంత్రి పొన్నం ప్రభాకర్ , గ్రేటర్ కమిషనర్ ఇలాంబర్తికీ వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ..ప్రజాపాలన లో దరఖాస్తులు సమర్పిం చినప్పటికి, నేటికి అనేక మంది దరఖాస్తుదా రుల పేర్లు ఆన్ లైన్ లో కనిపించకపోవడంతో వారికీ ఉచిత కరెంటు, గ్యాస్ వంటి పథకాలు రావట్లేదన్నారు. వీరిలో అనేక మంది పేద విలేఖరులు సైతం ఉండటం గమనార్హమన్నా రు. రేషన్ కార్డ్స్ జారీ కోసం చేస్తున్న సర్వేలో అధికారులు, సిబ్బంది వద్ద ప్రజాపాలన దరఖాస్తుదారుల డేటా లేనట్లుగా సమా చా రం ఉందన్నారు. దీనిపై మంత్రిని వివరణ కోరగా ఆయన దాట వేయడం శోచనీయమ న్నారు. ఆన్ లైన్ లో మిస్ అయిన సమాచా రాన్ని సవరించేందుకు ఎడిట్ ఆప్షన్ పెట్టా లని గతంలోనే అప్పటి కమీషనర్ ఆమ్రపా లికి తాను వినతి పత్రం ఇవ్వగా, సరిద్దిడానికి కొంత ప్రయత్రం జరిగిందన్నారు. ఆమె ఆకస్మి కంగా ట్రాన్స్ఫర్ కావడంతో, ఇప్పటి కమీషన ర్ ఇలాంబర్తి పూర్తిగా చేతులు ఎత్తేశారని కార్పొరేటర్ శ్రవణ్ విమర్శించారు. ఈ విష యమై తాను కమీషనర్ ఇలాంబర్తి కలిసిన ప్పటికి సరైన సమాధానం రాకపోవడంతోనే తాను ఇక్కడికి వచ్చిన మం త్రిని కలిసినట్లు చెప్పారు. **ఎట్టకేలకు..మంత్రి పొన్నంకు వినతిపత్రం..** జీహెచ్ఎంసి లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి గ్రేటర్ మేయర్ వస్తారని ఎదు రు చూశామని , అయితే మేయర్ ను మంత్రి సమీక్షకు పిలువలేదని ఆలస్యంగా తెలిసిం దని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. దీంతో తాను మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చే ప్రయత్నం చేయగా వారు తీసుకోవడానికి, కనీసం సమస్య వినడానికి నిరాకరించడంతో అక్కడ ఉన్న డిప్యూటీ మేయర్ తో శ్రవణ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తాను, సమస్య పై మంత్రికి వినతిపత్రం ఇచ్చి వివరిద్దామని వస్తే, ఆయనకు వినడానికి ఇబ్బంది ఏంటని కార్పొరేటర్ ప్రశ్నించారు. చేత గాని మంత్రుల తో ప్రజలు నష్టపోతున్నారని శ్రవణ్ తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో, డిప్యూటీ మేయర్ అభ్య ర్థన మేరకు మంత్రి ప్రభాకర్, ఆగి వినతి పత్రం తీసుకున్నారని కార్పొరేటర్ తెలిపారు.

# జనాభా దామాషా ప్రకారం ఎస్సి, ఎస్టీ, బీసీ, రిజర్వేషన్‌లు పెంచాకే, స్థానిక ఎన్నికలు జరపాలి

## ప్రజా సైన్యం, వ్యవస్థాపక, అధ్యక్షులు. డా. వేములవాడ.రాజ్ కుమార్




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : దేశం లో 94 శాతం కలిగిన బడుగు, బాహీన వర్గాల జనాభా లెక్కలు తెల్చాకే స్థానిక ఎన్నికలు జరపాలని దళిత సైన్యం. పార్టీ, వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు, డా.వేములవాడ రాజ్ కుమార్, తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అడగకుంనే, ఐదు శాతం లేని అగ్రకుల వర్గాలకు, మోడీ నాయకత్వం లోని, ఎన్ డీ ఏ. ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్ లు కట్టబెట్టిందని, దేశంలో 94 శాతం జనాభా కలిగిన ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలను దగా చేస్తున్న కేంద్ర తీరుపై అన్నివర్గాలతో కలిసి పోరాట కార్యక్రమం చెప్పడతామని, డా. రాజ్ హెచ్చరించారు. ఎస్సి రిజర్వేషన్ లు 20శాతం, ఎస్టీ 14శాతం, బీసీ ల రిజర్వేషన్ లు 42శాతం పెంచిన తర్వాతే గ్రామ, మండల ఎన్నికలు నిర్వహించాలని డాక్టర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ పార్టీ ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాల రిజర్వేషన్ లు పెంచుతామని ఇచ్చిన హామీ తక్షణమే అమలుచే యాలంన్నారు. పై వర్గాల రిజర్వేషన్ ల రద్దుకు కేంద్రం తో చేతులు కలిపిన ప్రభుత్వం కుట్ర చేస్తూ, రేషన్ కార్డు ల రద్దుకు భారీ పన్నాగం పన్నుతున్న ప్రభుత్వం తీరు మారక పోతే పోరాటం తప్పదని డాక్టర్. వేముల వాడ రాజ్ కుమార్ హెచ్చరించారు.

# టి.ఎన్.జి.ఓ.యూనియన్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ బ్రాంచ్ హైదరాబాద్ జిల్లాకు నూతన కార్యవర్గం ఎన్నిక



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ బ్రాంచ్ హైదరాబాద్ జిల్లాకు నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు మంగళవారం నూతన కార్యవర్గం కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నూతన కార్యవర్గం మూడేళ్ళపాటు కొనసాగుతుందని ఎన్నికల అధికారిగా వ్యవహారించిన ఏ. సుధాకర్ తెలిపారు. ఎన్నికల అధికారి ఏ. సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ యూనియన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పేర్లను ఆయన ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఖైరతాబాద్ మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న భీమ్లా,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా హైదరాబాద్ జిల్లా డి.ఎస్.ఓ. సర్వే అండ్ ల్యాండ్ డిప్యూటీ ఐ.ఓ.ఎస్.గా విధులు నిర్వహిస్తున్న జి. రాజేశం,ఉపాధ్యక్షులు-1గా హైదరాబాద్ జిల్లా యు.ఎల్.సి.లో డిప్యూటీ ఐ.ఓ.ఎస్.గా విధులు నిర్వహిస్తున్న ఏ. సుబ్రమణ్యేశ్వర్‌రావు,ఉపాధ్యక్షులు-2గా హైదరాబాద్ జిల్లా డి.ఎస్.ఓ. సర్వే అండ్ ల్యాండ్ డిప్యూటీ ఐ.ఓ.ఎస్.గా విధులు నిర్వహిస్తున్న జి. కిరణ్‌కుమార్,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ డిఎస్ఓ. కార్యాలయంలో ఎస్.డి.ఎం.గా విధులు నిర్వహిస్తున్న ఈ. యాదమ్మ,కార్యదర్శిగా హైదరాబాద్ జిల్లా ఎల్.అండ్ ఏ. (జనరల్) ఎస్.డి.సి. కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. విజయ్‌కుమార్,జాయింట్ సెక్రెటరి-1గా హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ డిఎస్ఓ. కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజ్‌కిరణ్,జాయింట్ సెక్రెటరి-2గా హైదరాబాద్ జిల్లా ఎం.ఆర్.డి.సి.ఎల్. ఎస్.డి .సి. కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న బాల్య నాయక్,మహిళా విభాగం జాయింట్ సెక్రెటరిగా ఎస్.వి. ధనశ్రీ,కోశాధికారిగా అమీర్‌పేట్ మండల కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.ఎస్.బాల్‌రాజ్,ఆర్గనైజింగ్ సెక్రెటరిగా హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ డిఎస్ఓ. కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న టి. వెంకటేష్,పబ్లిసిటీ సెక్రెటరిగా నాంపల్లి మండల కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.శేషుకుమార్, సభ్యులుగా బండ్లగూడ మండల సర్వేయర్‌గా ఎల్. శ్రీనాథ్,హిమాయత్‌నగర్ మండల సర్వేయర్ సిహెచ్.ఉమామహేశ్వర్, హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ డిఎస్ఓ. కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా ఎం. రాంపాల్,హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ డిఎస్ఓ. కార్యాలయంలో సిడి గ్రేడ్-1గా విధులు నిర్వహిస్తున్న నవీద్ అలీ ఖాన్,హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ డిఎస్ఓ. కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విదులు నిర్వహిస్తున్న మీర్జా ముస్తఫా అలీ బేగ్‌లు ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గంను జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీరాం,అనంత్‌రెడ్డి తదితరులు నూతన కార్యవర్గం ప్రతినిధులందరికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి, సంక్షేమమే పరమావధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృఎద్ధి, సంక్షేమమే పరమావధిగా ఎల్లవేళలా కృఎషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని డివిజన్ 1,15,17,19,20 లల్లోని పలు కాలనీలలో 4.19 కోట్లతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృఎద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో నిజాం పేట్ కార్పొరేషన్ ను కోట్లాది రూపాయల నిధులతో అభివృఎద్ధి పరిచి మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృఎద్ధి పరచామన్నారు. రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృఎషి చేస్తామని అన్నారు.

**★శంకుస్థాపన కార్యక్రమ వివరాలు★** 15వ డివిజన్ పరిధిలోని పత్తికొండ చెరువు నుంచి బెరేకా చర్చ్ వరకు 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజ్, సిసి రోడ్డు పనులకు, సాయిబాబా దేవాలయం వద్ద 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు, రాజీవ్ గాంధీ నగర్ నందు 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, 17వ డివిజన్ నందు గల కౌసల్య కాలనీలో 60 లక్షల వ్యయంతో గ్రంథాలయం, డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణం, సాయి క్రిషాజ హిల్స్ నందు 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు, 1వ డివిజన్ లో 85.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు, స్టాం వాటర్ లైన్ పనులు, 19 డివిజన్ పరిధిలోని లక్ష్మీ కాలనీలో 10 లక్షలతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులు, 20వ డివిజన్ పరిధిలో 8.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న స్టాం వాటర్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, గాజుల సుజాత, రాఘవేందర్ రావు, బాలాజీ నాయక్, జ్యోతి నరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సలీమ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబశివారెడ్డి, స్వామి, అజయ్ చౌదరి, ప్రదీప్, జశ్వంత్, వైయస్, మేకల మధుసూదన్, రవీందర్ రెడ్డి, శివ, ఖాన్, దూసకంటి వెంకటేష్, సలీం, మహిళా నాయకురాలు క్రిష్ణ మంజరి, స్వర్ణ కుమారి, యూత్ నాయకులు బద్రి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ధైర్యాన్నిస్తుంది : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతో ధైర్యాన్నిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు వైద్య సేవలు పొందుతున్నారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన మహంకాళి కృఎష్ణ కు 57,500, తడకల మంజుల కు 60,000, కల్లెం రవీందర్ గౌడ్ కు 30,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చాలా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృఎష్ణ యాదవ్, నగేష్, మధుసూదన్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల -వివేకానంద అవార్డులు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :ఉజ్వల సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన వారికి వివేకానంద స్ఫూర్తి అవార్డ్స నుప్రధానోత్సవం కార్యక్రమం రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వకుళాభరణం కృఎష్ణ మోహన్ రావు పాల్గొని అవార్డ్స ను ప్రధానం చేశారు. ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ మాట్లాడుతూ.. ఉజ్వల సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో సేవలందిస్తున్న వారిని గుర్తించి అవార్డ్స ను అందజేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాదులోనే కాకుండా దేశ రాజధాని ఢిల్లీలో కూడా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రముఖ సంఖ్యా శాస్త్రా నిపుణుడు దైవజ్ఞ శర్మ, గౌతమ్ ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ బాల్ రాజ్ గౌడ్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కేశవ్ గురుస్వామి, జర్నలిస్ట్ నూనె సతీష్ యాదవ్ ; శ్రీ సాయి శాంతి సహాయ సేవ సమితి చైర్పర్సన్ డాక్టర్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా, సంస్థ అధ్యక్షురాలు ఎం. లక్ష్మీ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ మెడల్‌ను అందుకున్న షాలోలిన్ నింజాస్ కుంగ్‌ఫూ అసోసియేషన్ సీనియర్ సిఫు డా. జి. ఆజీత్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బిర్లా ప్లానెటోరియంలోని భాస్కర ఆడి టోరియంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన " ఇంటర్నేషల్ పుష్కార్ అవార్డు-2025" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కేశవ్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కేశవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అందరికి అకాడమి తరపున మెడల్స్,సర్టిఫికేట్లను అందజేశారు. అవార్డులను అందుకున్న వారిలో షాలొలిన్ నింజాన్ కుంగ్ ఫూ అసోసియేషన్ సీనియర్ సిఫ్ డా. జి. ఆజీత్, విద్యార్థులు జి. హేమ్,జి. రేవా, గోగికార్ దీక్ష్‌వర్ధన్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా భాస్కర ఆడిటోరియంలో కరాటే మాస్టర్లతో,విద్యార్థులతో ఎంతో కిటకిటలాడింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వ్యవస్థాపకులు కేశవ్ గౌడ్ అందరికి అభినందనలు తెలియజేశారు.

# వార్డ్ సభను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిప ల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191 ఎన్టీ ఆర్ నగర్ లో ప్రజా పాలనా వార్డు సభలో ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్ లతో కలిసి వార్డ్ సభను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం, అర్హులైన 184 మంది నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, 08 మంది ఇందిరమ్మ ఇల్లు, స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా గుర్తింవు, అదే విధంగా 413 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులుగా గుర్తించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మంజునాథ్, మేనేజర్ జయ రాజు, వార్డు ఆఫీసర్ పూర్ణిమ, సీనియర్ అసిస్టెంట్ కె. ప్రతాప్ సింగ్, 191ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృఎష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభరణి, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్, బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### రూ. 87.60 లక్షల వ్యయంతో చేపట్టి

# సుందరీకరణ పనులు ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి







హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలో సుందరీకరణకు పెద్ద పీట వేసినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం సాయంత్రం నారాయణగూడ, వై ఎం సి ఏ చౌరస్తా వద్ద మొత్తం రూ. 87.60 లక్షల వ్యయంతో చేపట్టిన సుందరీకరణ పనులు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. నారాయణగూడ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ కింద రూ. 40 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు. అక్కడే రూ. 10.60 లక్షల వ్యయంతో చేపట్టిన ఫ్లై ఓవర్ రూఫు ఓవర్ లైటింగ్ పనులు, వై ఎం సి ఏ చౌరస్తా వద్దు రూ. 37 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన డెకరేషన్ విద్యుత్ దీపాల ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రభుత్వ హయంలో హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృాఎద్ధికి కృాఎషి చేస్తున్న నేపథ్యంలో సుందరీకరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. నగర ప్రజలకు, హైదరాబాద్ కు వచ్చే పర్యాటకుల కోసం సుందరీకరణ పనులు కళాత్మక దృాఎష్టి తో చూసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గ్రేటర్ లో వివిధ ప్రాంతాల్లో నగర సుందరీకరణ కోసం ఫ్లై ఓవర్లు, సెంట్రల్ మీడియం, జంక్షన్లను గుర్తించి హైదరాబాద్ ఇమేజ్ ను పెంచేందుకు కళాత్మకంగా శిల్పాలు, వినూత్న థీమ్స్, జంక్షన్ ఇంప్రూవ్మెంట్ యువతకు, పిల్లలకు స్ఫూర్తి నిచ్చే పెయింటింగ్ చిత్రాలు, పార్కుల వద్ద సుందరీకరణ పనులు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే సుందరీకరణ నగరంగా గ్రేటర్ హైదరాబాద్ ను తీర్చిదిద్దే క్రమంలో 6 జోన్లకు మొత్తం రూ.149 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఆరు జోన్ల పరిధిలో రూ. 149.84 కోట్ల అంచనా వ్యయంతో 224 సుందరీకరణ పనులు చేపట్టినట్లు మేయర్ పేర్కొన్నారు. చిన్నారులకు, యువతకు స్ఫూర్తినిచ్చే సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఫ్లైఓవర్లకు కళాత్మక చిత్రాలు వేయడం, పార్కులు, ప్రహరీ గోడలు, ప్రభుత్వ భవనాలు మొదలైన వాటిపై థీమ్స్ తో సుందరీకరణ చేయడం, సెంట్రల్ మీడియన్, ఎ.ఎస్ రేలింగ్ పనులు, జంక్షన్లలో ఇతివృా ఎత్తాలతో శిల్పాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహాలక్ష్మి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డి సి మారుతి దివాకర్ ఎస్ ఈ రత్నాకర్, , విద్యుత్ ఈ ఈ సంతోష్ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 7వ వార్షిక క్రీడలు

## ప్రారంభించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి








గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి లోని సైబరాబాద్ కమిషనరేట్ మైదానంలో మంగళవారం పోలీస్ 7వ వార్షిక స్పోర్ట్స్ అండ్ డ్యూటీ మీట్ పోటీలు ప్రారంభించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీ అవినాష్ మహంతి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ గేమ్స్లో పాల్గొనే సిబ్బందిని అభినందించారు. ఈవెంట్లలో చురుకుగా పాల్గొనేలా పోలీసు సిబ్బంది అందరినీ ప్రోత్సహించారు. వాకింగ్, రన్నింగ్, ఫుట్బాల్ ఆడటం, టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్, స్విమ్మింగ్ లేదా మరేదైనా వ్యాయామం అయినా రోజువారీ చేయాలనీ సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని, తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. కనీసం ఒక్క కార్యక్రమంలోనైనా పాల్గొని స్పోర్ట్స్ మీట్ను విజయవంతం చేయాలని సీనియర్ అధికారులను కోరారు.ఈ మేరకు నాలుగు రోజుల పాటు వాలీబాల్, రన్నింగ్, టగ్ అఫ్ వార్ క్రికెట్ విభాగంలో పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డేవిడ్, డీసీపీలు పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.




### లింగంపల్లి రైల్వే స్టేషన్లో ప్రయాణికుల ఆందోళన



హైదరాబాద్: నగరంలోని లింగంపల్లి రైల్వే స్టేషన్లో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. చిత్తాపూర్ – సికింద్రాబాద్ మధ్య నడుస్తోన్న చిత్తాపూర్ ఎక్స్ప్రెస్ సరైన సమయానికి రావడం లేదని నిరసన వ్యక్తం చేశారు. లింగంపల్లి రైల్వే స్టేషన్కు చేరుకున్న తర్వాత రైలును అడ్డుకొని ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ప్రతిరోజు ఉదయం 7:30 గంటలకు లింగంపల్లి రైల్వే స్టేషన్కు చేరుకోవాల్సిన రైలు.. మూడు, నాలుగు గంటలు ఆలస్యంగా నడుస్తుండటంతో ఉద్యోగాలకు వెళ్లే వారు సకాలంలో కార్యాలయాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కచ్చితమైన సమయ వేళలు పాటించాలని డిమాండ్ చేస్తూ ప్రయాణికులు పట్టాలపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న లింగంపల్లి పోలీసులు ఆందోళన చేస్తున్న ప్రయాణికులను అదుపులోకి తీసుకొని పోలీస్స్టేషన్కు తరలించారు.

# ఘనంగా సబిహాబేగం పుట్టిన రోజు వేడుకలు

### కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేసిన కార్పొరేటర్





అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం పుట్టిన రోజు వేడుకలు పర్వత్నగర్లోని మినీ ఫంక్షన్హాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ కార్పొరేటర్కు పుష్పగుచ్ఛం అందజేసి, కేక్కచ్చేసి, సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, పిల్లి తిరుపతి, రామారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షు నాగుల సత్యం, పర్వత్నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాహిద్ షరీఫ్ బాబా, బస్తీ అధ్యక్షులు, మహిళా నాయకురాల్లు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఒలింపియాడ్ క్యాట్‌లో సత్తా చాటిన జూబ్లీహిల్స్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తమ సత్తా చాటి సరిలేరు మాకెవ్వరు అని ఎలుగెత్తిచాటారు. డిసెంబర్ 8న జరిగిన ఈ టెస్ట్‌లో మొత్తం 86 మంది పాల్గొనగా 69 మంది వివిధ స్థాయిల్లో విజేతలుగా నిలిచారు. ఏకంగా 17 మంది విద్యార్థులు నగదు బహుమతులు గెలిచి శ్రీచైతన్యకు శ్రీచైతన్యే పోటీ అని అన్నట్లుగా విజయ విహారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ప్రిన్సిపాల్ నిరోషా విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఎజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, కో-ఆర్డినేటర్ జయకుమార్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. సిఅండ్ఎం ఇన్‌చార్జ్ రియాజ్, ఒలంపియాడ్ ఇన్‌చార్జ్ మౌనిక, మహేశ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డూప్లికేట్ ఏటిఎం కార్డుల ద్వారా నగదును తస్కరిస్తున్న ముగ్గురు అంతర్‌రాష్ట్ర ఘరానా దొంగల అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వివిధ బ్యాంకులకు సంబంధించిన ఏ.టి.ఎం. కార్డులతో నగదును తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు అంతర్‌రాష్ట్ర ఘరానా దొంగలను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు,బహదూర్‌పురా పోలీసులుకల్సి పట్టుకుని,రిమాండ్‌కు తరలించడం జరిగిందని సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ అంతర్ రాష్ట్ర ఘరానా దొంగల వివరాలను వెల్లడించారు. హర్యానాకు చెందిన వకీల్ అలీ (45),ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఫర్మాన్ (23),నగరానికి చెందిన ఒబైద్ అరీఫ్ (30),హర్యానాకు చెందిన ఇస్లాం (పరారీ),యు.పి.కి చెందిన గుల్లు (పరారీ)వీరంతాకల్సి ఓ ముఠాగా ఏర్పడి,వివిధ బ్యాంకులకు సంబంధించిన ఏ.టి.ఎం. కార్డ్స్‌ద్వారా డబ్బులను తీసి,తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ ముఠా ప్రధానంగా వృద్ధులు,మహిళలు,నిరక్షరాస్యులు ఏ.టి.ఎం. సెంటర్‌కు డబ్బులను డ్రా చేస్తున్న వారిమీద తగిన నిఘా ఉండిచి,ఆ సమయంలో ఈ ముఠాలోని సభ్యులు వారికి సహాయం చేసేటట్లుగా నటిస్తూ, నకిలీ ఏ.టి.ఎం. కార్డులను వారి చేతికి ఇచ్చి,అసలైన ఏటిఎం కార్డులను ఉంచుకుని,వెంటనే అక్కడినుంచి తప్పించుకుని సమీపంలోగల ఏ.టి.ఎం.కువెళ్ళి ఇతరులకు సంబంధించిన ఏ.టి.ఎం.కార్డులను ఉపయోగించి,వారి డబ్బులను తస్కరిస్తుంటారని డి.సి.పి. తెలిపారు. ఇలా ఈ ముఠా ఏకంగా తెలంగాణ,ఆంధ్ర,ఒడిస్సా,కర్ణాటక రాష్ట్రాల్లో మొత్తం 18 నేరాలకు పాల్పడి,ఏ.టి.ఎం.కార్డు హోల్డర్ల దృష్టిని మళ్ళించి,నిండా వారిని మోసగించి, వారి బ్యాంకు ఖాతాలనుంచి ఏ.టి.ఎం.లద్కారా డబ్బులను డ్రా చేసి,జల్సా జీవితాన్ని గడిపేవారని డి.సి.పి. తెలిపారు. బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడం జరిగిందని, సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్‌పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు బహదూర్‌పురా పోలీసులతోకల్సి ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి 105 వివిధ బ్యాంకుల ఏ.టి.ఎం.లు,రూ.7.60 లక్షల నగదు, ఒక ఫోర్ వీలర్,ఒకటి టూ వీలర్,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి.అందె శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏ.సి.పి. ఎం.ఏ.జావీద్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర,బహదూర్‌పురా ఇన్‌స్పెక్టర్ రఘునాథ్, డి.ఐ. పి. శ్రీకాంత్‌రెడ్డి, ఎస్.ఐ.లు జి. ఆంజనేయులు,ఎం.మహేష్,కె. నర్సింహులు,ఎన్. నవీన్,జి. అంబేద్కర్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలు-కళాశాలల్లో ప్రవేశాలకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా మైనార్టీ అధికారి ఇలియాస్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మైనార్టీ గురుకుల పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకోసం అర్హులైన ,అసక్తిగల అభ్యర్థులనుంచి ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా అల్పా సంఖ్యాక సంక్షేమ అధికారి మహ్మద్ ఇలియాస్ ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను హైదరాబాద్ జిల్లానందుగల టి.ఎం.ఆర్.40 పాఠశాలలు,40 జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం (జనరల్ ,ఒకేషనల్),సి.ఓ.ఈ జూనియర్ కళాశాల 5వ తరగతిలో మైనార్టీలకు (ముస్లీంలు, క్రైస్తవులు,పార్సీలు, జైనులు,సిక్కులు,బౌద్ధులు),నాన్ మైనార్టీలు ఏస్సీ,ఎస్టీ,బి.సి.,ఓ.సి.విద్యార్థుల నుంచి, ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాక్ లాగ్ ఖాళీలు 6,7,8 తరగతుల్లో ముస్లీం,క్రైస్తవులు,పార్సీలు,జైనులు, సిక్కులు, బౌద్ధులులనుంచి స్వీకరించడం జరుగుతుందన్నారు. అర్హత,ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో తమ వెస్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి,28వ తేదిలోగా దరఖాస్తులను సమర్పించాలని,ఇతర వివరాలకోసం మీ దగ్గరలోని మైనార్టీ గురుకుల పాఠశాలలనందు సంప్రదించాలని ఆయన కోరారు.

## ఇంటి తాళాలు విరగ్గొట్టి బంగారు అభరణాలు నగదును దొంగిలించిన దొంగలను పట్టుకున్న గుడిమల్కాపూర్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగకోసం ఇంటికి తాళంవేసి, సొంత ఊరికి వెళ్ళితే,తిరిగివచ్చేసరికి ఇళ్ళంత గుల్లచేసి,ఏకంగా 42 గ్రాముల బంగారు అభరణాలు,756 గ్రాముల వెండి అభరణాలు,సుమారు రెండు లక్షల నగదును దొంగిలించిన పరారీ అయిన నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి భారీగా బంగారు,వెండి అభరణాలు,నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని కుల్సుంపురా డివిజన్ ఇన్‌ఛార్జీ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....భోజగుట్ట వివేకానందనగర్‌కు చెందిన ఉప్పరి కృష్ణ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 13వ తేదిన నారాయణపేట్ జిల్లాలోని మఖ్తల్ ప్రాంతానికి బయలుదేరారు. ఇంటికి తాళం వేసి ఉండడం గమనించిన ఇదే ప్రాంతానికి చెందిన ఏరికి పవన్ )28),సాలర్‌జంగ్ కాలనీకి చెందిన సయ్యద్ అజీమ్(21)లుకల్సి ఇంటి తాళాలను విరగ్గొట్టి,అల్మారాలోనున్న బంగారు అభరణాలు,వెండి అభరణాలతోపాటు నగదును స్వాధీనం చేసుకుని పరారీ అయ్యారని ఏ.సి.పి. తెలిపారు. బాధితులు ఈనెల 16వ తేదిన సొంత ఊరునుంచి తిరిగి ఇంటికిరాగా, ఇంటి తాళాలు విరగ్గొట్టి కనబడడం,బీరువా ధ్వంసం కావడం,అందులోనున్న నగదు,బంగారు, వెండి అభరణాలు చోరికి గురికావడంతో వెంటనే గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదును స్వీకరించారు. కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మున్వర్ ఆదేశాలమేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి,సి.సి.కెమెరాల ఆధారంగా ఇద్దరు నిందితుల ఆచూకి తెలుసుకుని,వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, చేసిన దొంగతనాన్ని పోలీసులముందు ఒప్పుకోవడంతో, వారివద్దనుంచి బంగారు,వెండి అభరణాలు,రూ.87వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పవన్‌మీద గతంలో క్రిమినల్ కేసులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కేసును గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ భైరి రాజు ఆధ్వర్యంలో ఎస్.ఐ.లు సయ్యద్ సదుద్దీన్,ఐ.చంద్రశేఖర్,హెచ్.సి. బాలకృష్ణ,పి.సి. మహ్మద్ ఇబ్రహీం, జి. సాయినాథ్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు దుప్పట్లు పంపిణీ

### డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రాత్రిపూట ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో చలిగాలులతో చిన్నపిల్లలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్‌రెడ్డి కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ సారథీ సొసైటీ వద్ద ఉన్న శ్రీ ఆదర్శ అనాథ శరణాలయమును సందర్శించి అక్కడ అనాథ చిన్న పిల్లలకు రాత్రి పూట చలి తీవ్రత నుండి కాపాడుకునేందుకు తన స్వంత ఖర్చులతో దుప్పట్లుతో పాటు పండ్లు, బిస్కట్స్ పంపిణీ చేశారు. చలి తీవ్రత నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా దుప్పట్లు, పండ్లు, బిస్కట్స్ పంపిణీ చేసిన రవి శేఖర్‌రెడ్డిని అనాథ శరణాలయము నిర్వాహకులు కృతజ్ఞత తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు మాచర్ల పీటర్ పాల్, నాగరాజు, భారత్, వినోద్ కుమార్, అనాథ శరణాలయం నిర్వాహకులు పాల్గొన్నారు.

## భద్రత ప్రమాణాలతో కూడిన యాక్సెస్ నిర్ధారించి దశలవారీగా రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, 133,మచ్చబొల్లారం డివిజన్ కౌకూరు భరత్ నగర్ లో రహదారి కొలతలు తీసుకున్నందున కౌకూర్ యొక్క అవస్థాపనను పెంపొందించే దిశగా ఈరోజు ఒక ముఖ్యమైన దశను ప్రారంభించడం జరిగిందని సినియర్ కాంగ్రెస్ నాయకులు తుడిమెళ్ల మల్లికార్జున్ అన్నారు.భరత్ నగర్, జి. హెచ్. ఎం. సి. వర్క్ ఇన్స్పెక్టర్ మార్గదర్శకత్వంలో. అఫ్రోజ్. ఇప్పటికే ఉన్న మార్గం, దాని అసమాన రీతిలో ఉండే భూభాగాల ద్వారా, ముఖ్యంగా పిల్లలు మరియు సీనియర్ సిటిజన్లకు తీవ్రమైన భద్రతా ప్రమాదాలను కలిగిస్తుందని,. దీనిని పరిష్కరించడానికి, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన యాక్సెస్ను నిర్ధారించడానికి దశలతో పూర్తి చేసిన కొత్త రహదారిని నిర్మించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపారు. నివాసితులందరికీ. కార్పొరేటర్ జితేంద్ర నాథ్ ఎం. సి. ఈ., మహేష్ గార్లకు ధన్యవాదాలు తెలువుతున్నానాన్నారు.

## నేషనల్ రోడ్డు సేఫ్ట్ మాసోత్సవంలో భాగంగా స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించిన చార్మినార్ ట్రాఫిక్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చార్మినార్ ట్రాఫిక్ డివిజన్ ఏ.సి.పి. కె. లక్ష్మణ్ పర్యవేక్షణలో నేషనల్ రోడ్డు సేఫ్ట్ మాసోత్సవంను పురస్కరించుకుని చార్మినార్‌వద్ద చార్మినార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం. సురేందర్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి.,ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేకంగా ఆటో అండ్ క్యాబ్ డ్రైవర్లకు మందు సేవించి, డ్రైవింగ్ చేయవద్దంటూ,దానివల్ల కలిగి నష్టాలు,ప్రమాదాల గురించి వారిఇకి తగిన అవగాహన కలిగించారు. ఈ ర్యాలీ ప్రధానంగా చార్మినార్‌నుంచి గుల్జార్‌హౌజ్,వరకు ఆటో,క్యాబ్ డ్రైవర్లతోకల్సి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు కె. నర్సింగ్‌రావు,జి. కరుణాకర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.